10. Scientist S-3 (In any branch of Agri. Soil Science, Agronomy or preferably Economics) (One post) Rs. 1500-2000, at I.I.S.R., Lucknow, Age : 50 years or below.
Qualifications essential : (i) Doctorate in any branch of Agri. Soil Science, Agronomy or preferably Economics (relaxable to Master's degree or equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research and responsible leadership of productive research programmes in the relevant field). (ii) At least 7 years experience of research/teaching (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 10 years for those having a Master's degree or an equivalent qualification.

CENTRAL INSTITUTE FOR RESEARCH ON GOATS, MAKHDOOM, MATHURA (U.P.)

11. Scientist S-3 (Livestock Prodn. & Management) (One post) Rs. 1500-2000, at C.I.R.G., Makhdoom, Mathura. Age : 50 years or below.
Qualifications essential : (i) Doctorate in Livestock Production and Management/Animal Genetics and Breeding/Animal Physiology/Animal Nutrition (relaxable to Master's degree in case of candidates with exceptionally distinguished record of productive research programmes in the relevant field). (ii) At least 7 years experience of research/teaching in goat/sheep production (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing Doctorate and 10 years for those having a Master's degree or an equivalent qualification.

12. Scientist S-3 (Animal Genetics & Breeding) (One post) Rs. 1500-2000, at C. I. R. G., Makhdoom, Mathura, Age : 50 years or below.
Qualifications essential : (i) Doctorate in Animal Genetics and Breeding (relaxable to Master's degree or an equivalent qualification in the case of candidates with exceptionally distinguished record of productive research and responsible leadership of productive research programmes in the relevant field). (ii) At least 7 years experience of research in Animal Genetics and Breeding preferably in goat or sheep genetics (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate degree and 10 years for those having a Master's degree or an equivalent qualification.

INDIAN AGRICULTURAL RESEARCH INSTITUTE, NEW DELHI

13. Scientist S-3 (Agril. Extension-Sr. Training Specialist) (One post) Rs. 1500-2000, at I.A.R.I., New Delhi, Age : 50 years or below.
Qualifications essential : (i) Doctorate in Extension Education (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research and responsible leadership of productive research programme in the field of Extension Education/Agril. Management/Extension Training). (ii) At least 7 years experience of research/teaching/extension training (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 10 years for those having a Master's degree or an equivalent qualification.

14. Scientist S-3 (Plant Breeding) (One post) Rs. 1500-2000, at Regional Station, Hyderabad under I.A.R.I., New Delhi, Age : 50 years or below.
Qualifications essential : (i) Doctorate in Plant Breeding and Genetics (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research and responsible leadership of productive research programmes with relevant field work). (ii) At least 7 years experience of research/teaching (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 10 years for those having a Master's degree or an equivalent qualification.

ICAR RESEARCH COMPLEX FOR NEH REGION, SHILLONG

15. Scientist S-3 (Animal Science) (Joint Director) (One post) Rs. 1500-2000, at ICAR Research Complex for NEH Region, Shillong, Age : 50 years or below.
Qualifications essential : (i) Doctorate in any discipline of Animal Sciences (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research and responsible leadership of productive research programme in the relevant field). (ii) At least 7 years experience of Research/Teaching in the field of Animal Sciences (excluding the period spent for obtaining Doctorate degree) for candidates possessing a Doctorate and 10 years for those having a Master's degree or an equivalent qualification.

VIVEKANANDA PARVATIYA KRISHI ANUSANDHAN SHALA, ALMORA

16. Scientist S-2 (Soil & Water Conservation Engg.) (One post) Rs. 1100-1600, at V.P.K.A.S., Almora, Age : 45 years or below.
Qualifications essential : (i) Master's degree in Agricultural Engineering with specialisation in Water & Soil Engineering (relaxable to Bachelor's degree or an equivalent qualification in case of candidates with experience in Water and Soil Engineering). (ii) At least 3 years experience in the field of Soil and Water Management for candidates possessing a Master's degree and 5 years for those having a Bachelor's degree or an equivalent qualification.

17. Scientist S-2 (Agril. Chemistry) (One post) Rs. 1100-1600, at V.P.K.A.S., Almora, Age : 45 years or below.
Qualifications essential : (i) Doctorate in Agricultural Chemistry (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least 5 years research/teaching experience (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

CENTRAL SHEEP & WOOL RESEARCH INSTITUTE, AVIKANAGAR.

18. Scientist S-2 (Textile Chemistry) (One post) Rs. 1100-1600, at C.S.W.R.I., Avikanagar, Age : 45 years or below.
Qualifications essential : (i) Doctorate in Organic/Textile Chemistry (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least 5 years experience of research in the relevant field as evidenced by published work (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

CENTRAL INLAND FISHERIES RESEARCH INSTITUTE, BARRACKPORE

19. Scientist S-2 (Agril. Statistics) (One post) Rs. 1100-1600, at Dhauli, Orissa under C.I.F.R.I., Barrackpore, Age : 45 years or below. Reserved for S.C. candidate.
Qualifications essential : (i) Doctorate in Statistics (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least 5 years Research/Teaching experience (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

INDIAN VETERINARY RESEARCH INSTITUTE, IZATNAGAR

20. Scientist S-2 (Agril. Statistics) (One post) Rs. 1100-1600, at I.V.R.I., Izatnagar, Age : 45 years or below. Reserved for S.C. candidate.
Qualifications essential : (i) Doctorate in Health Statistics/Biostatistics (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least 5 years research/teaching experience (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

CENTRAL ARID ZONE RESEARCH INSTITUTE, JODHPUR

21. Scientist S-2 (Agril. Extension) (One post) Rs. 1100-1600, at Daijar (Jodhpur) under CAZRI, Jodhpur, Age : 45 years or below. Reserved for S.T. candidate.
Qualifications essential : (i) Doctorate in Agricultural Extension (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least 5 years of research/teaching experience (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate, and 8 years for those having a Master's degree or an equivalent qualification.

NATIONAL RESEARCH CENTRE FOR GROUNDNUT, JUNAGARH (GUJARAT)

22. Scientist S-2 (Genetics and Cytogenetics) (One post) Rs. 1100-1600, at N.R.C.G., Junagarh, Age : 45 years or below. Reserved for S.T. candidate.
Qualifications essential : (i) Doctorate in Agril. Botany/Genetics (relaxable to M.Sc. or equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least 5 years research experience (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

CENTRAL SOIL SALINITY RESEARCH INSTITUTE, KARNAL

23. Scientist S-2 (Plant Physiology) (One post) Rs. 1100-1600, at C.S.S.R.I., Karnal, Age : 45 years or below.
Qualifications essential : (i) Doctorate in Plant Physiology (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates having exceptionally distinguished record of productive research). (ii) At least 5 years research/teaching experience in Plant Physiology (excluding the period spent for obtaining Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

CENTRAL PLANTATION CROPS RESEARCH INSTITUTE, KASARAGOD

24. Scientist S-2 (Agril. Entomology) (One post) Rs. 1100-1600, at C.P.C.R.I., Regional Station, Vittal (Karnataka), Age : 45 years or below.
Qualifications essential : (i) Doctorate in Agril. Entomology/Zoology (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with record of productive research). (ii) At least five years research experience in entomological problems on Plantation Crops (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

25. Scientist S-2 (Soil Science) (One post) Rs. 1100-1600, at Vittal Regional Station (Karnataka) under C.P.C.R.I., Kasaragod, Age : 45 years or below.
Qualifications essential : (i) Doctorate in Soil Science/Agricultural Chemistry (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least five years research experience in Soil Science/Agril. Chemistry (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

CENTRAL INSTITUTE FOR RESEARCH ON GOATS, MAKHDOOM, MATHURA (U.P.)

26. Scientist S-2 (Livestock Products & Technology) (One post) Rs. 1100-1600, at C.I.R.G., Makhdoom, Mathura, Age : 45 years or below.
Qualifications essential : (i) Doctorate in Livestock Products Technology (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least five years research/teaching experience (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

27. Scientist S-2 (Agril. Extension) (One post) Rs. 1100-1600, at C.I.R.G., Makhdoom, Mathura, Age : 45 years or below. Reserved for S.C. candidate.
Qualifications essential : (i) Doctorate in Agril. Extension/Livestock Production & Management (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least 5 years experience in extension work and training/research/teaching in the relevant field (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

28. Scientist S-2 (Veterinary Medicine) (One post) Rs. 1100-1600, at C.I.R.G., Makhdoom, Mathura. Age : 45 years or below. Reserved for S.C. candidate.
Qualifications essential : (i) Doctorate in Veterinary Medicine (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least 5 years research/teaching/clinical experience in the field, particularly on goat and sheep diseases (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

INDIAN AGRICULTURAL RESEARCH INSTITUTE, NEW DELHI

29. Scientist S-2 (Agril. Extension Rural Sociologist) (One post) Rs. 1100-1600, at I.A.R.I., New Delhi, Age : 45 years or below.
Qualifications essential : (i) Doctorate in Rural Sociology/Sociology/Extension Education with specialisation in Rural Sociology (relaxable to Master's degree or an equivalent qualification in case of candidates with exceptionally distinguished record of productive research). (ii) At least five years research/teaching experience at post-graduate level in Educational Psychology (excluding the period spent for obtaining the Doctorate degree) for candidates possessing a Doctorate and 8 years for those having a Master's degree or an equivalent qualification.

INDIAN COUNCIL OF AGRICULTURAL RESEARCH, KRISHI BHAVAN, NEW DELHI

33. Asstt. Editor (Tamil) T-6 Category III of Tech. Service (One post) Rs. 700-1300 at ICAR Hqs., New Delhi, Age : 35 years or below.
Qualifications essential : (i) Master degree in Agriculture or allied sciences/Tamil of a recognised University (ii) Three years experience of writing popular scientific features and/or translation in Tamil.

Closing date for receipt of applications in Agricultural Scientists Recruitment Board Office is 24-8-1982.
(7-9-1982 for candidates abroad and in the Andaman and Nicobar Islands, Lakshadweep, Minicoy and Amindivi Islands, State / Union Territories in the North Eastern Region, Ladakh Division of J & K State and Sikkim).

General Instructions :

1. For application forms, please write to the Secretary, Agricultural Scientists Recruitment Board, Nirmal Tower 26 Barakhamba Road, New Delhi 110001 Request for forms must specify Advt. No., Name of the post and item number and should be accompanied by a self addressed unstamped envelope (23 x 10 cms size).
2. Separate application with separate fee is required for each post.
3. Application forms complete in all respects should reach office of the ASRB together with the application fee of Rs. 8 (Rs. 2 for SC/ST candidates) in the form of Crossed Indian Postal Order drawn in favour of the Secretary, Indian Council of Agricultural Research by the closing date. Applications received after the closing date will not be entertained.
4. Candidates abroad may apply on plain paper and send their applications together with an International Postal Order covering the application fee drawn in favour of the Secretary, Indian Council of Agricultural Research so as to reach the office of the ASRB by the closing date.
5. If suitable candidates belonging to SC/ST are not available for filling up the vacant posts in a particular grade and discipline, the reservation will be transferred to another post/posts in the same grade irrespective of the discipline to which it belongs. As such, non-SC/ST candidates can also apply for reserved vacancies.
6. Crucial date for determining the age limit of candidates for each post will be the closing date for receipt of applications from candidates in India There will be no maximum age limit for ICAR employees. Relaxation in age is allowed to SC/ST persons to the extent perm

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. ఆషాఢ బ. తదియ శుక్రవారం

1982 వ సం. జులై 9. శుక్రవారం, బ. తదియ : సా. 7.25, శ్రవణ : ఉ. 7.24, వర్జ్యం: వ. 11.46 మొదలు 1.31 వరకు.

1982 వ సం. జులై 10 శనివారం బ. చవితి: రా. 8.49, ధనిష్ట : వ. 9.37, వర్జ్యం : సా 5.21 మొదలు 7.04 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. ఆషాఢ బ. తదియ శుక్రవారం

పుస్తకాల కొరత

పాఠం పుస్తకాల కొరత పెద్ద సంచలనాన్నే లేవతీస్తోంది. పిల్లలకి పాఠం పుస్తకాలు దొరకకపోవటం శోచనీయమే కాని అవి లభ్యం కాకపోవటం ఇంత ఆందోళన కలిగించటం ఒక విధంగా సంతోషించతగిన విషయం విద్యార్థిని, విద్యార్థులలో చదువుకొనటానికి గ్రంథాలు కావాలన్న కోరిక ప్రబలటం మంచిది. విద్యాశాఖ మంత్రి వివరణ ప్రకారం 206 లక్షల పుస్తకాలు కావాలి. పయి ఏటికి కూడా పనికివస్తాయని ప్రభుత్వంవారు 300 లక్షల పుస్తకాలని అచ్చు వేయిస్తున్నారుట. వీటిలో 140 లక్షల దాకా సిద్ధం అయ్యాయిట. వీటి పంపకం జరుగుతున్నప్పటికి 66 లక్షల కొరత ఉంది. ఇది చిన్న కొరత ఏమీ కాదు కాని జూలయి 15 నాటికి కావలిసినన్ని పుస్తకాలు విడుదల కాగలవని ప్రభుత్వంవారి విశ్వాసం. ప్రభుత్వంవారు ఎన్నో ముద్రణశాలలని నడుపుతున్నారు. అవి వాటి శక్తిని అనుసరించి నడవటంలేదన్నది [illegible] ఏమీ కాదు ఎప్పుడో తెప్పించిన యంత్రాల పెట్టెలు [illegible]కుండా అలాగే పడిఉన్నాయని చెప్పబడుతూ ఉంటుంది. [illegible] ఏర్పడినప్పటికి ప్రభుత్వంవారు పాఠం పుస్తకాలని [illegible]ప్రెస్‌లలో కూడా అచ్చు వేయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని [illegible]లు చాలక వారు చండీగర్, కర్ణాటక, కేరళలలో [illegible]తల [illegible]కాలని ముద్రింపచేశారుట అచ్చు వేయించే సౌకర్యాలే [illegible]కుండా కాగితం కూడా కొరవడినట్లు తెలుస్తోంది. లేవీ కాగితం [illegible]గా ఫాక్టరీల నుంచి రాలేదు కనుక ఇబ్బంది వచ్చి [illegible] విద్యాశాఖ మంత్రి చెబుతున్నారు. కాగితం కొరత [illegible]దుకు వచ్చిందో అర్థంకాదు. గిట్టుబాటు ధరలు దొరకనప్పుడు ఉత్పత్తిదారులు కృత్రిమంగా కొరతలు సృష్టించటంలో ఆశ్చర్యం లేదు. బస్, రైల్వే తపాలా ఛార్జీలని పెంచటానికి ప్రభుత్వంవారు వెనుదియ్యటంలేదు చక్కెర, కాగితం వంటి సరుకుల విషయంలో మాత్రం మొహమాటాలు కనిపిస్తాయి. కాగితం మీద ఉండే నిబంధనలని అమలుపరచటం కష్టం అన్న సంగతి సర్వలోకవిదితం. పెద్ద పరిశ్రమలని నడిపేవారూ, అధికారులూ, రాజకీయవాదులూ లాలూచీపడి సామాన్య జనం పద్ద వీలయినంత రాబడుతున్నారన్న ఆరోపణ తరుచు వినపడుతూనే ఉంటుంది. ఈ రకం ఆరోపణలలో నిజం లేకపోలేదన్న విధంగా ప్రవర్తిస్తూ ఉంటారు అన్ని వర్గాల వారూ కూడా. కొన్ని సంవత్సరాలలో మిగులు ఉత్పత్తి, మరికొన్ని సంవత్సరాలలో కొరతలూ రావటం అయోమయంగా ఉంటుంది. అభివృద్ధి విషయంలోనే కాకుండా అన్ని విషయాలలోనూ అనుకరణనే విధానంగా పెట్టుకున్న ప్రభుత్వంవారు కనీసం పాఠం పుస్తకాల విషయంలోనయినా కొన్ని విదేశాలవారు ఏమిచేస్తున్నారో తెలుసుకుని అవసరమయిన విధానాలని అమలుపరచటానికి ప్రయత్నించవచ్చు. కొన్ని దశాబ్దాల క్రింద విదేశ ప్రచురణ సంస్థల పాఠం పుస్తకాలు ఇబ్బంది లేకుండా దొరికేవి అప్పటిలో ఇందరు చదువుకునేవారు కాదు. కాని ఇప్పుడు కూడా సక్రమంగా తమ విధులు నెరవేర్చేవారికి మరికొన్ని పుస్తకాలు అచ్చువేసి పంచటం దుస్సాధ్యం కానక్కరలేదు సోషలిజమ్, ప్రజాసేవ పేర అధికారంలో ఉన్నవారు తమ పెత్తనాన్ని పెంచుకొనటానికి చేసే ఏర్పాటులు అందరికీ కష్టాలు పెంచుతున్నాయనటంలో సందేహం లేదు. కేంద్ర మంత్రులూ, ముఖ్యమంత్రులూ కూడా జంకు వదులుకుని ప్రభుత్వ రంగం నడిచే తీరుని విమర్శిస్తున్నారు. పాఠం పుస్తకాల ఉత్పత్తి ఎంత ముఖ్యమయినదో గ్రహించి అధికారంలో ఉన్నవారు వాటి కొరత రాకుండా తగిన ఏర్పాటులు చెయ్యగలరని ఆశించాలి. పాఠం పుస్తకాలు దొరికినంతమాత్రాన చాలదు. వాటి నాణ్యత కూడా తగిన స్థాయిలో ఉండాలి.

నాస్తిక అధ్యయన శిబిరం

విజయవాడ, జులై 8 : ధైర్యము, నిజాయితీ, జ్ఞానము, సేవ అనే నాలుగు స్తంభాల మీద సమాజ పరివర్తన కొరకు జరుగుతున్న స్వచ్ఛంద కృషి ఆధారపడి ఉంటుందని సామరితనం, అవినీతి, వంకుచిత మనస్తత్వం, ప్రతి విషయం అలస్యం కావడం అభివృద్ధికి బద్ద శత్రువు అని నాస్తికోద్యమ నాయకుడు శ్రీ లవణం చారు. శ్రీ వీరయ్య స్వాగతం పలికారు.

మొవ్వ తాలూకా శ్రీకాకుళంలో ఆర్థిక సమతా మండలి ఆధ్వర్యాన జరిగిన అధ్యయన శిబిరంలో పేర్కొన్నారు.

సమాజ పరివర్తన, స్వచ్ఛంద కృషి పాత్ర అనే అంశంపై రెండు రోజులపాటు శిబిరం నిర్వహింపబడింది. శ్రీమతి హేమలతా లవణం, డా. జి. విజయంకూడా ప్రసంగించారు. శ్రీ వీరయ్య స్వాగతం పలికారు.

పోడూరు పంచాయతి ప్రగతి

పంచాయితీ రాజ్య వ్యవస్థలో నూతన పంథాలో ఎన్నికలు జరిగి సంవత్సరము పూర్తి అయిన సందర్భములో పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు పంచాయితీ సమితి సంవత్సర కాలములోపు సాధించిన ప్రగతిని, జరుగబోయే సంవత్సరమునకు తలపెట్టిన కార్యక్రమమును సమితి అధ్యక్షులు శ్రీ వెన్నమ్మల రామరాజు సమర్పించిన నివేదికను ఈ క్రింది విధముగా తెలియజేశారు.

ఆస్పత్రులలోను, సమితికి సంబంధించిన సంస్థలలోను పని చేయుచు సమితి నిధుల నుండి సిబ్బంది జీతభత్యముల నిమిత్తము రు.2,75,000లు ప్రభుత్వము వారు భర్తు చేశారని సమితి అధ్యక్షులు అన్నారు. ముగిసిన ఆర్థిక సంవత్సరములో పంచాయితీ సమితికి జనరల్ నిధులనుండి రు.5,18,000లు వచ్చినవి అని, వీటిలో బలహీనవర్గములకు, పెడ్యాలు కులస్థుల వినియోగమునకు రు. 56,000లు, పెడ్యాలు తెగల అభివృద్ధికి, గృహ నిర్మాణమునకు, పక్కా సిమెంటు డ్రైయినుల నిర్మాణమునకు రూ. 19,168లు, మహిళా సంక్షేమ కార్యక్రమములక్రింద రు. 26,000 లు భర్తు చేశామని తెలిపారు. హరిజన వాడలో కనీస వసతులు ఏర్పాటుకు రు. 23,590లు మంజూరు చేశామని ఆయన వివరించారు.

సమితిలో అనేక పాఠశాలలకు భవనములు రిపేరు చేయుటకు సుమారు ఒక లక్ష రూపాయలు అవసరమనియు, సుమారుగా రు. 50,000 లు సమితి సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు అధికారులకు ప్రతిపాదనలు పంపినామని, రెండవ దాన్ పనులకు రూ. 50,000 లు ప్రపోజల్సుకు పంపగల మన్నారు సమితికి ప్రస్తుతము ప్రభుత్వము వారు నిధులు చేయు కంటెంజెంటు గ్రాంటు 10 శాతం నుండి 6 శాతం తగ్గించుటవల్ల కండక్ట్రిన్ జీతములు చెల్లింపుకు మించి చేయుటకు నిధులు సరిపోవుట లేదని, దీనిని ప్రభుత్వము వారిని 6 శాతం నుండి 10 శాతంవరకు పెంచవలసినదిగా కోరెదమని అన్నారు. సమితిలోని వివిధ పాఠశాలలకు, కనీస సౌకర్యముల నిమిత్తం ఫర్నీచరు కొనుగోలుకు రూ. 30,000 లు, రిపేరు చేయుటకు రు. 10,000 లు ప్రస్తుత కంటెంజెంటు గ్రాంటులో అవకాశము కల్పించినామని ఈ పని రెండు నెలలలో పూర్తి చేయించగలమని అన్నారు. 1981—82 సంవత్సరము: భీమవరపురం అప్పర్ ప్రైమరీ పాఠశాలను అప్‌గ్రేడ్ చేశామని, ముసలప్రర్రుపుల్లీల పేటలోను, పెనుమదంలో రాజుల గర్వులోను చెరొక ఏకోపాధ్యాయ పాఠశాలలు ఈ సంవత్సరం ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సంవత్సరము అగ్రిరు ప్రాథమిక పాఠశాలగా అప్‌గ్రేడ్ చేశామని, పాఠశాలలోని కేర్ పథకము ప్రస్తుతము 44 సెంటర్లలో 3925 మందికి, 25 సెంటర్లలో పిల్లలకు ఈ పథకముకింద 1000 మందికి నిర్వహించి విస్తరించవలసినదిగా కోరామని, పనిగాక శిశు పోషణకు 14 సెంటర్లలో 1295 ఎ. యస్. పి. బాల్వాడీ సెంటర్లు నిర్వహించుచున్నామని సమితి అధ్యక్షులు వ్యక్తపరిచారు.

1980—81 సంవత్సరము నుండి 110 పనులకు జాతీయ గ్రామీణ ఉపాధి కన్నా పథకము క్రింద రూ. 27,39,000 లు ఖర్చుయినవి. బిల్లు పరిశీలన వారు మంజూరుచేశారు. జూలై నెలాఖరికి 15 పాఠశాలలు భవన నిర్మాణములు పూర్తి అగును. కాని ఇంకనూ బిల్లు పరిశీలన నుండి రూ. 10 లక్షల రూపాయల నిధులు నిలువలయినవని, ఇంకనూ నాల్గులక్షల రూపాయలకు ప్రస్తుతము పెండింగు బిల్లులు ఉన్నవని, డిశంబరు 82 నాటికి సమితికి సమారుగా 15 లక్షల రూపాయలు గ్రాంటు అవసరమై ఉన్నదని, మంజూరు కాబడిన సమగ్ర శిక్షణ పని అగినదని తెలియపర్చారు.

సమితిలో 202 ప్రాథమిక పాఠశాలలు నడియు 11 అప్పర్ ప్రైమరీ పాఠశాలలు1981—82 లో నిర్వహించబడుచున్నవని, వీటిలో 105 పాఠశాలకు మాత్రమే స్వంత భవనములున్నవని, అద్దెలేని పాఠశాలలు 48 పాఠశాలలు నిర్వహించబడుచున్నవని తమ నివేదికలో తెలియజేశారు. సమితిలో 59 గ్రామ పంచాయితీలలోను 32 పంచాయితీలకు పంచాయితీ కార్యాలయములున్నవని, ప్రస్తుతము 6 పంచాయితీ కార్యాలయ భవన నిర్మాణములో ఉన్నవని, మిగిలినవి దశలవారీగా నిర్మాణమునకు ప్రయత్నముచేస్తామని అన్నారు.

1981—82 సంవత్సరములో గ్రామీణ గృహ నిర్మాణ పథకముక్రింద రు. 400 ల వ్యయముతో 379 తాటి ఆకు గృహములు నిర్మించబడినవి. 82—83 సంవత్సరములో రూ. 1000లు వ్యయములో 175 తాటి ఆకు గృహములు నిర్మాణమునకు అమలులోఉన్నవి. శాశ్వత గృహ నిర్మాణ పథకము క్రింద రు. 4000 లు ఖర్చుతో 262 గృహములు, రు. 6,000 ల ఖర్చుతో 83 గృహములు అంచనాకై ప్రతిపాదన పంపామని, రు. 4000 లు అంచనాకైన ఇండ్లకు రూ. 2,000 లు సబ్సిడీ ప్రభుత్వము మంజూరు చేయుట జరిగినదని తెలిపారు.

సమితిలో ఇంటివారకు ఎక్సయిజ్ చేసిన ఇండ్ల స్థలములకు పట్టాలు చేయుటకు రు. 25 లక్షల రూపాయలు గ్రాంటుగా మంజూరు చేయాలని ప్రభుత్వమువారికి వ్రాశామని, 81—82 సంవత్సరములో 3 లక్షల రూపాయల మేరకు పట్టాలు చేయు కార్యక్రమము పూర్తి అయినదని అన్నారు. 81—82 సంవత్సరములో అన్ని పంచాయితీ పన్నులు నూటికి నూరుశాతము వసూలు చేసినామని తెలియపర్చారు.

బలహీన వర్గముల గ్రాంటు క్రింద రూ. 75,000 లు పంచాయితీ సమితికి ప్రభుత్వము నుండి బాటు చేసినదని. సిమ్మెంటు లేకపోవుటవల్ల ఆశించిన ఫలితములు సాధించలేకపోయామని, పై నిధులలో మూడు నెలలలో పూర్తి చేయగలమని అన్నారు. సమితి ఏరియాలో అమలులో ఉన్న కేంద్రీకృత మంచినీటి పథకములు క్రింద 12 పంచాయితీలలో సమాజ వినియోగమునకు అవసరమగు నిధులు మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరెదమని పోడూరు సమితి అధ్యక్షులు శ్రీ పి. రామరాజుగారు సంవత్సర కాలములో సమితి సాధించిన ప్రగతిని వివరించారు.

—సాగిరాజు రామచంద్రరాజు

దినఫలం

9-7-1982 శుక్రవారం

శక సం. 1904 ఆషాఢం— 18

* మేషం : కార్యక్రమం చకచకా సాగిపోతుంది. వాణిజ్యవ్యాపారంలోమంచి లాభం చేకూరగలదని గ్రహిస్తారు. "ఫాక్టరీ" యజమానులు యిబ్బందులకు లోనుగాగలరు.

* వృషభం : కార్మిక రంగంలో, సాహితీరంగంలో చేసేఉద్యోగంలో, బాగా మేలుచేకూరగలదని గ్రహిస్తారు. నలుగురిలో పేరుప్రతిష్ఠలు చేకూరగలవు మీకు రాబడిగలదినమే.

* మిథునం : చాలదినాలుగా నేతికి అందక నిలచినపనం. ఈదినం అందే అవకాశంగలదు. ముఖ్యబంధువులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు.

* కర్కాటకం : ఆదాయం. పనులందు అవకాశం. బంధువులతో శుభకార్యాల గూర్చి ముచ్చటించుట. మేలుకోరిన వారు దావపనకురాగలుగుట యిత్యాది శుభములు జరుగును.

* సింహం : చాలశాంతంగా ఓపికతో నిబ్బరంగా కార్యరంగంలో దిగాలి. దైనందినకార్యాలపట్ల ఎంత శ్రద్ధ చూపితే అంతమంచిది అప్రయత్నంగా ఒకానొకకార్యం జరిగిపోయెదినం.

* కన్య : ఉద్యోగంలో ఉన్నతస్థితిని అందుకొనేఅవకాశం. గ్రామానగాని. ఉన్నచోటగాని పేరుప్రతిష్ఠల వృద్ధి చేసికొనుటకుగాని అవకాశంగలదు.

* తుల : పనానికిలోపంలేదు. రాబడి వృద్ధినందగలదు. మీ ప్రయత్నాలువలవంతంకాగలవు, బంధువర్గీయులలో మంతనాలు సాగింపగలరు, ఉద్యోగంలోస్థితి పెరుగుతుంది.

* వృశ్చికం : రాబడి చెప్పతగినంత లేకపోయినను, కార్యానుకూలతకు, సుఖశాంతులకు ఎలాటిలోపంరాదు. మీ మూలాన జరుగవలసినపనులు సుకరంగా లాభదాయకంగా నెరవేరగలదినం.

* ధనుస్సు : ఉత్తమఫలదాయకదినం. అనుకొన్నప్రకారం ముఖ్యవార్తలు అందటమేగాక ధనంకూడా చేతికిఅంది అవసరాలుతీరనున్నవి.

* మకరం : అమూల్య వస్తువేకరణకు ఆదాయంలో అభివృద్ధినందుటకు, సాహితీరంగంలో సదవకాశాలు లభించుటకు యిది ఉత్తమదినంగా భావించాలి. శ్రమించాలి.

* కుంభం : చాలమంది క్రయవిక్రయాలందు లాభార్జనకు పోరాడుతారు. ఒకానొకవిషయం జరుగలేదని తాపత్రయపడేవారికి, ఈ దినం కార్యం నెరవేరుటకు ఉత్తమదినం. అభికూడాగలదు.

* మీనం : అస్థివిషయంగా, బంధువులతోగాని, పరిచితులతోగాని, చుట్టుప్రక్కలవారితోగాని గొడవలు రాకుండా చూచుకోవాలి. మీ మేలు కోరినవారు యిబ్బందిపరుతారు. శుభకార్య ప్రస్తావనలు ఉంటాయి.

విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

వివరణ

మహాశయా, (21—6—82) మీ దిన పత్రికలో "స్వాతంత్ర్య సమర యోధులు?" అనే శీర్షికలో శ్రీ గాది రామారావు లేఖ చదివాను.

3—6—82 న తేదీన ఆంధ్ర పత్రికలో "ఐందరులో స్వాతంత్ర్య సమరయోధులకు ఘన సన్మానం జరిగిందని, అందులో ఒకరిని చూచినాలా ఆశ్చర్యపోయానని, వారు 1952 వరకు కమ్యూనిస్టు పార్టీలోవున్నారని,1952కు 1947 కు ముందు కమ్యూనిస్టులలో పాటు వారు 6 మాసాలుకూడా జైలుకు వెళ్లలేదని బందరు పట్టణం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను మరువలేవి, మరువరాని పోరాటాలు ఘట్టాలు ప్రసాదించినదని, ఆ పోరాటాలలో ప్రేక్షకుడుగా కూడా పాల్గొన లేదని వ్రాసిన వ్రాతలు మీరు ప్రచురించారు.ఇతడు నన్ను దృష్టిలో వుంచుకొని వ్రాసిన వ్రాతలు, అని అతిస్పష్టంగా అర్థమగుతుంది. పరిశీలించి ప్రచురించవలసి వుంది. "నేను ఆ ఘన సన్మానంలో పాల్గొన్న కమ్యూనిస్టునే!కాని స్వాతంత్ర్య సమరయోధుడుగా కేంద్ర ప్రభుత్వము గుర్తించిన వాడను. ఆ లేఖ వ్రాసిన వ్యక్తికి తెలియక, నన్ను అవమానకరంగా చిత్రిస్తూ, తన అమాయకు వ్యక్తపర్చుకున్నాడు.

నేను 1930 నుంచి 1942 వరకు కాంగ్రెస్‌వాదిగా అనేక ఉద్యమాల్లో పాల్గొని జైళ్లకు వెళ్లిన స్వాతంత్ర్యసమరయోధుడను. అంతేగారు, నా జైళ్లు జీవితం 1942 కు రెండు సంవత్సరాలు కాలము గలదు. ఆ తర్వాత నేను కమ్యూనిస్టుపార్టీలో వుండి 1947 నుంచి 1972 వరకు మచిలీపట్నము పురపాలక సంఘ సభ్యుడుగా ఉన్నాను. 1947 లో కమ్యూనిస్టు పార్టీలో వుండగానే, మచిలీపట్నము నుంచే 1950 వరకు డిటెన్యూగా జైలు జీవితము అనుభవించిన వాడను. 1956 నుంచి 1972 వరకు మచిలీపట్నంలో అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొని, అడపాదడపా జైళ్లయాత్ర సాగించిన వ్యక్తిని! నా చరిత్ర తెలియక, మీ పత్రికలో తప్పుడు వ్రాతలు వ్రాస్తే వాటిని మీరు కనీసము పత్రికా మర్యాదను కూడా పాటించకుండగా కమ్యూనిస్టులు ద్రోహులుగా చరిత్ర తెలియని దద్దమ్మలు వ్రాస్తే ప్రచురించుట కొరగాని పని. ఆఘన సన్మానం జరిగింది 20.5.82 తేదీన. ప్రభుత్వము వారు (ప్రజా సంబంధ శాఖ) జరిపిన సన్మానము. అందులో సర్వశ్రీ తంగిరాల వీరరాఘవరావు, గురజాడ రాఘవశర్మ, కాశీనాథుని పూర్ణచంద్రశర్మ, భావరాజు నరసింహారావు, నేను (గోవాడ నిరీక్షణ రావు) యివే పోటోలు మీ పత్రికలో ప్రచురించారు. ఆ మహాసభ కృష్ణా జిల్లా కలెక్టరు యాజమాన్యంలో జరుపుటకు నిర్ణయించారు. కనీసము "పోరాటాల్లో ప్రేక్షకుడుగా కూడా పాల్గొన లేదు అని శ్రీ గాది రామారావు కళ్లు మూసుకొని వ్రాసారని చెప్పక తప్పదు.! ఇతడు ప్రతినిత్యమూ మచిలీపట్నములో తిరుగుతూ వున్న నన్ను ఆడిగి అయినా తెలుసుకొని వ్రాస్తే సబబుగా వుండేది, ఏదో దురుద్దేశ్యముతో కొరగాని కొరవిని నెత్తిని పెట్టుకొని, పత్రికల్లో వ్రాసున్న తప్పుడు వ్రాతలకు అతనిపై కలిసి నన్నులు చెప్పుకొనవలసి వస్తుంది చట్ట రీత్యా! నేను లాంటి పత్రిక గ్రహీత. కేంద్ర ప్రభుత్వం చేత పెన్షన్ పొందుతున్న వాణ్ణి, పైగా జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘ ఉపాధ్యక్షుడను. రాష్ట్ర స్వాతంత్ర్య సమరయోధుల సంఘ కార్యవర్గ సభ్యుడను.

రాష్ట్ర ప్రభుత్వము నియమించిన స్వాతంత్ర్య సమరయోధుల సలహా సంఘ సభ్యులో, ప్రముఖ కమ్యూనిస్టునాయకుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు, తెలంగాణా పోరాటవీరుడు శ్రీ రావినారాయణ రెడ్డిగారున్న సంగతి ఆ లేఖ వ్రాసిన వ్యక్తికి తెలియదా? పక్కా కమ్యూనిస్టు అయితే,స్వాతంత్ర్య సమర యోధులు కారా?

చరిత్ర తెలియక యిష్టం వచ్చినట్లు వ్రాతలు వ్రాస్తే మీరు ప్రచురించుట చాలా పొరపాటు అని మీకు గుర్తు చేస్తున్నారు.

గోవాడ నిరీక్షణరావు, స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, మచిలీపట్నం. (కృష్ణా)

గ్రామాధికారులు

అయ్యా ! దేశమునకు వెన్నెముక వంటి గ్రామములు, ఆ గ్రామముల సంపదను కాపాడి, పరిసరముల భద్రతను కాపాడి రైతులకు అండగా వుండే గ్రామాధికారులు (కరణం — మునసబు) విషయంలో ప్రభుత్వంవారి వైఖరి (మనుసు) అర్థంకావడంలేదు. దేశంలోని అందరు ఉద్యోగులకంటే తక్కువ వేతనం (జీతం) తీసుకునేది ఒక గ్రామాధికారులు మాత్రమే. (నా ఉద్దేశ్యంప్రకారం) ఇంకా అంటే ఆయా గ్రామాలలో మామూళ్లు వసూలు చేసుకోండి అంటారు. ఇచ్చే వూరు అయితే ఫరవాలేదు. లేకపోతే ఆ వేతనం మీద ఆధారపడి జీవించవలసిందే. కొద్దో గొప్పో ఆస్తి ఉన్నవారికి ఇబ్బంది లేదు. అది లేక వేతనం మీద ఆధారపడేవాళ్ల సంగతి ఆ దేవుడికెరుగు. పైగా కొన్ని కొన్ని సమయములందు వేతనములు నెల సరిగారావు. ఇంకా 'జమాబంధి' సమయము నందు జవాబుబంధి ఖర్చులకుగానూ అదనముగా వేతనం ఉండదు. దానిలోన్ పై అధికారులకు మామూళ్లు ఇచ్చుకోవాలి.,అలా అయితే గానీ, జమాబంధి పూర్తిగాదు. ఇక మధ్య తరగతి కుటుంబీకుల సంగతి వర్ణనాతీతం. దేశమునకు వచ్చు కొన్ని కోట్ల రూ. ల ఆదాయములో ఎక్కువ భాగము భూమి శిస్తు, నీటి పన్ను వగైరా పన్నుల మూలకంగా,గ్రామాధికారులు వసూలు చేయగా వచ్చినదే. కనీసం ఇది గుర్తించుకొని అయినా గ్రామాధికారులకు వేతనములు పెంచవలసిందిగా కోరుచున్నాను. రోజు రోజుకు పెరుగుచున్న నిత్యావసర వస్తువుల ధరలు మధ్యతరగతి కుటుంబీకులను మరీ బలహీనులను చేస్తున్నది. ఇక రైతుల సంగతి సరేసరి. యర్రగుంట్లపాటి శేషగిరి రావు, యర్రగుంట్లపాటి అమ్మరాజు (కరణం) గారి కుమారుడు పార్కువీధి, నత్తానపల్లి.

మనసము

అయ్యా ! ఇటీవల ఎన్. టి. ఆర్. తెలుగు దేశము పార్టీ స్థాపించి, ముందుగా హరిజన నాయకులను కూడగట్టుకొని తీరా పని అయిన తరువాత కులవర్గ ప్రాబల్యము అంచనా వేసుకొని వారి గుర్తింపును రద్దు చేయుట శోచనీయము. ఈ ఒక్క సంఘటన చాలు ఇక ముందైనా హరిజన బలహీనవర్గాలవారు నాయకులు దూరదృష్టితో డా. బి. ఆర్. అంబేద్కర్ ప్రబోధించినట్లు మీరంతా ఏకమైతే మీ ప్రయోజనాలను కాపాడుకోవేందుకై అసెంబ్లీలకు పార్లమెంటుకు మీ ప్రతినిధులు మీరు పంపించుకోగలరు. లేనిచో భవిష్యత్ లేదన్న వాక్కులు మనసను చేసుకోండి. పదమళ్ల భాస్కరరాజు,కన్వీనర్,షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం, ఏలూరు.

దేశీయవైద్యం, ప్రభుత్వ ఆదరణ

అయ్యా ! మన ప్రభుత్వంవారు ఒకవంక దేశీయ వైద్యమును అభివృద్ధికి తీసికొని రావాలని మాటలలో చెప్తూ, ఆచరణలో సవతి తల్లిప్రేమగా చూడబడుతున్నట్లు విశదమగుచున్నది. దేశీయ వైద్యుల అభివృద్ధికి ఏవిధంగాను సహకరించక, వారిని అణగద్రొక్కే విధంగా దేశీయ వైద్యమంత్రిగారు, డైరెక్టరుగారు బి. క్లాసు వైద్యులను అలక్ష్యముగా చూస్తున్నారు. దేశీయ బి. క్లాస్ వైద్యులే గ్రామీణ ప్రజల అవసరాలను తీర్చగలవారేయని వారు గుర్తించుకోవాలని మనవి చేయుచున్నాను. ప్రభుత్వంవారు 6 సంవత్సరములు సర్వీసుచున్న కంటింజెంటు, నాల్గవ తరగతి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పే కమీషనర్ల జీత, భత్యములు వగైరా కిస్తార్సులను వారికి వర్తింపజేయ వచుండగా, 10 సంవత్సరములుకు పైగా సర్వీసును పొందియున్న బి క్లాస్ దేశీయవైద్యులు యెడ ఎందుకు వర్తింప జేయరో దేశీయ వైద్య మంత్రిగారు, డైరెక్టరుగారు ఆలోచిస్తున్నారా ?

దేశీయ వైద్యులకు ప్రత్యేక ఫండ్సులేనిదే, దేశీయ వైద్యం అభివృద్ధి చేయజాలరని గూడా మనవి చేయుచున్నాను.

కేరళ ప్రభుత్వంవారు దేశీయ వైద్యమునకు సంవత్సరానికి నూరు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయని, ప్రతి గ్రామములో ఒక ఆయుర్వేద వైద్యశాలను స్థాపిస్తున్నామని మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ. కె. నయనార్‌గారు సెలవిచ్చియున్నారు. రాష్ట్రములోని బిక్లాస్ రిజిస్ట్రేషన్ పొందని వేలమంది దేశీయ వైద్యులు రిజిస్ట్రేషన్ పొందక అనేక ఇబ్బందులకు గురవుచున్నారు.

విలేజి వైద్యగవర్నమెంటు ట్రయినింగు కోర్సును మరలా ప్రవేశపెట్టి, రెండు సంవత్సరముల కోర్సుగా పెంచి దేశీయ వైద్యులకు ప్రవేశమునకు అర్హులుగా చేయవలసినదిగా ప్రార్థించుచున్నాను.

డా.జి. శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్య రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్సు మెటర్నటీ అసిస్టెంట్ అండ్ అదర్ ఎంప్లాయీస్ రి. నెం. 72, / 78శాంతారాం భవన్ 22—93 ఏ. ఏ. ఏ. నగర్,నెల్లూరు.

ద్రా. క. తీర్మానం

అయ్యా ఈమధ్య కాలంలో బ్రాహ్మణులు అంటే ఇతర కులాలు వారికే కాకుండా రాజకీయనాయకులుకి, రాజకీయ పార్టీలుకి కూడా గిట్టటంలేదు.

దీనికి తాజా ఉదాహరణ జూన్ 14 న తమిళనాడులోని ద్రావిడ కజగం పార్టీ బ్రాహ్మణులకి ఇక ముందు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వరాదని ఏకగ్రీవంగా తీర్మానించి, దానిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలుకి పంపటం ఆశ్చర్యం కలిగించింది.

భారత పౌరులుగా ప్రతి బ్రాహ్మణునికి ఉద్యోగంచేసే హక్కు, పొందే హక్కు ఉంది. కొద్దికాలం క్రితం జగ్జీవన్‌రామ్‌గారు కూడా బ్రాహ్మణులని తుదముట్టించటం తన ధ్యేయం అని ప్రకటించుకొన్నారు. ఇంతపాపం బ్రాహ్మణులు చేయలేదే ?

దేశ చరిత్ర తిరగేస్తే తమ దేశ స్వాతంత్ర్యంకోసం ఎందరో బ్రాహ్మణకుల నాయకులు తమ ఆస్తిని, ప్రాణాలను పణంగా పెట్టారు. ప్రస్తుతం ఇరా బ్రాహ్మణులు మీద విరుచుకుపడి వాక్ స్వాతంత్ర్యం రావడానికి బ్రాహ్మణ నాయకుల కలవ ఎంతో ఉంది. ఏ తప్పు చేయకపోయినా ఇలా బ్రాహ్మణులు మీద విరుచుకొని పడటం కులతత్వం రెచ్చగొట్టటం అవుతుంది.

ఆడ్డా, అప్పూ లేకుండా బ్రాహ్మణులను ఏమర్మించే వారి నోరు మూయించడానికి బ్రాహ్మణులందరూ ఏకం కావడం ఒక్కటే మార్గం.

తిరువూరి గంగరాజు, మెహారువగరు, కాకినాడ—3.

క్రమశిక్షణ చర్య

అయ్యా ! రాజ్యసభ ఎన్నికలలో ప్రతిపక్షములలో వారు వారిలో వారికున్న అనైక్యతవలన కొన్నిసీట్లను పోగొట్టుకొనినారు. ముఖ్యముగ భా. జ. పా. అభ్యర్థి మైసూరులో 41 వోట్లు సంపాదించుకొనినాడు. ఫంటువాళ్లు 22 వోట్లను దీల్చి భా. జ. పా. అభ్యర్థి వోటమికి కారణ భూతులైనారు. అదే విధముగ రాజస్థాన్ ప్రతిపక్ష సభ్యులందరికి 52 వోట్లు ఉండగా మిత్రపక్షాల తరపున పోటీ చేసిన భా. జ. పా. ఆలిండియా ఉపాధ్యక్షునకు కేవలం 36 వోట్లు మాత్రమే వచ్చి పరాజితులైనారు. పోయిన పర్యాయము రాజ్యసభకు బంగారు లక్ష్మణ్‌కు కేటాయించిన వోట్లలో చాలా మంది వోట్లు వెయ్యలేదు.

పై పరిస్థితు లన్నింటిని గమనించి ఇలాంటి వ్యవహారములో పార్టీ ఆదేశమును ధిక్కరించి వోట్లు అనుకున్నవారికి, వెయ్యని వారికి ఆయా పార్టీలవారు ఆయా అభ్యర్థులపై ప్రశిక్షణ చర్య తీసుకొనవలయును. అప్పుడే పార్టీ ప్రతిష్ఠయిను మడించగలదు. అలాంటి ప్రయత్నము చేయుటకు పార్టీ ఉన్నతవర్గము అంగీకరించని ఎడల ముస్సుందు నిజాయితీ కలిగిన పక్షాలకు సంబంధించిన వ్యక్తులు నిజాయితీని విస్మరించే ప్రమాదము ఏర్పడగలదు. అట్టి అవకాశము కలుగకుండా చేసుకొనవలెను.

పై విషయములను బట్టి భా. జ. పా. అధికృతను ప్రతిపక్షముల వారిలో కొందరు సహించనట్లుగ కనిపించుచున్నది.

చతివాది సుబ్బారావు, శ్రీ ధనలక్ష్మి మెటల్ స్టోర్సు గాంధిరోడ్డు, ఒంగోలు.

పరిచయం

శ్రీ జె. మహేంద్రన్

శ్రీ మహేంద్రన్ వయస్సు 41 సంవత్సరాలు. మద్రాస్ విశ్వవిద్యాలయం పట్టభద్రుడు. "తుగ్లక్" వారి పత్రిక సంపాదకుడుగా మూడు సంవత్సరాలు పని చేశాడు. ఆ తర్వాత సినిమాలకు స్క్రీన్‌ప్లే వ్రాయడం, స్క్రీన్‌ప్లే వ్రాయడం ప్రారంభించాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసి చిత్ర పరిశ్రమలో ప్రవేశించాడు. నాటక రంగంలో కూడా ఆయన విజయం సాధించాడు. "తంగపతకం" అనే తమిళ నాటకం వ్రాశాడు. పెక్కు నాటకాలకు దర్శకత్వం వహించాడు. [illegible] దర్శకత్వం వహించిన మొదటి [illeg

పిగుయిన్

కడలిమగడి గగనానికి

ఆంగ్లమూలం శ్రీప్రేమ్‌తైన్య
అనువాదం : కొచెర్ల వెంకటరమణబిమ్మర్తి

[నిన్నటి సంచిక తరువాయి]

18

మా ప్రయాణం అలా సాగుతోంది. జోన్ ఉన్న "ఎయిర్ ఇండియా" సరిగ్గా నడవటంలేదు దాని యంత్రాన్ని సరిచేయటంలో అదుని పోయిన మయ్యాడు రాత్రి మకాం కోసం హిల్లరీ ఒక చోటును ఎంచాడు. అది గింగకు ఎడమప్రక్కగా గ్రామానికి దూరంగా ఉంది. అక్కడన్నీ మామిడి చెట్లే! ఆ ప్రదేశం చాలా అందంగా ఉంది. మంచినీటికోసం మారీక్ దూరంగా ఉన్న గ్రామానికి వెళ్లాలి అప్పటికే హిల్లరీ మాకు కావలసిన గుడారాన్ని నిర్మించాడు. పేమా వేడి టీ బిస్కట్లు అందించాడు. మా భోజనం యథాప్రకారం రాత్రి ఎనుమ్నర గంటలకు సిద్ధమైంది.

[7-9-77]

ఉదయమే కాలకృత్యాలకు మేము లేచాము. అప్పటికే నోట్లో వేప పుల్లలు పెట్టుకొని పళ్ళు తోముకుంటూ అక్కడి గ్రామీణులు మా చుట్టూ తిరుగుతూండటం నాకు ఆశ్చర్యం కలిగింది.

నరే స్నానం చేద్దామని గంగనది ఒడ్డుకు వచ్చి నరేన ప్రదేశాన్ని వెదకుతున్నా నదీప్రవాహానికి శవం కొట్టుకుపోవటం కనిపించింది. మనిషి కలుక్కుమంది దగ్గర్లో ఉన్న ఊళ్ళోకి వెళ్ళి శుభ్రంగా స్నానం చేశాను. నేను తిరిగివచ్చేటప్పటికి టిఫిన్ సిద్ధమైంది. ఉదయం ఏనిమిదిన్నర గంటలకే మా సామాన్లు సర్దుకొని ప్రయాణం ఆరంభించాము. సుమారు అరగంట ప్రయాణం బాగానే జరిగింది. బక్కారు నేరేలోపుగా ఒక్క కుదుపు కుదిపి "గంగా నావ" ఆగిపోయింది. నది మధ్యగా మొకపట్టిందన్నమాట అప్పటికే ఆ నావ ముప్పది అయిదు మైళ్ళ వేగంతో ప్రయాణం చేస్తోంది. లైఫ్ జాకెట్ లేకుండా నావ ముందు భాగంలో కూర్చున్న హరీశ్ అక్కడున్న బల్లకు గట్టిగా ఢీ కొట్టాడు. "కొన్ని క్షణాలు అంతా అగమ్యగోచరం అయిపోయింది"ని ఆయన తర్వాత చెప్పాడు. వెనుకగా కూర్చున్న నుంగ్మా ముందుకు తూలిపడ్డాడు. ఇయన నోటి నుంచి రక్తం కారుతోంది బరువైన సామాన్లు బి జి కాళ్ళమీద పడ్డాయి. ఆ కాళ్ళు ఊడి రావటంలేదు బాగా వలిగిపోయాయి మా నావకు ఇవేమీ కాబట్టలేదు. మేము ముందుకు వెళ్ళి పోతున్నాము గంగానావ మా వెనుక రావటంలేదనే సంగతి హఠాత్తుగా మేము గుర్తించాము. అంతే ఎయిర్ ఇండియా కివి నావలు వెనక్కు తిరిగాయి ఎక్కడా కిసుచూపు మేరలో గంగా నావ కనపడటంలేదు కొంత దూరం అలా వెనక్కి ప్రయాణం చేసి చేసి చిట్టచివరకు గంగానావ మెరక పటన చోటుకు వచ్చాము. అది నమ్మశక్యంగాలేదు. మేము కిసుచూపు మేరలో ఆగి నావ నుండి దిగి గంగా నావను కదిల్చే పనిలో ఉన్నాము మింగ్మా నోటి నుంచి రక్తం వస్తోంది. మందుల పెట్టెకోసం మాక్సు వెనక్కు వెళ్ళారు మింగ్మా క్రింది పెదవి లోపలి భాగంలో రెండంగుళాల లోతుగా గాయం అయింది ఒక ఇంజక్షన్ చేసి మాక్సు ఆ దెబ్బకు కుట్లు కుట్టారు మింగ్మా బాగా నావలో కూర్చుని ఉండే మాక్సు గంగానదిలో నిలబడిఉన్నారు. ఆ వైద్య విధానాన్నంతా మేము పల్మ తీశాము. అక్కడి ప్రవాహం అధ్వే ళ్ళుతులేదు నీటిలోని ఇసుక పొరలు స్పష్టంగా పైకి కన్పిస్తున్నాయి. బి. జి కాలిపై గాయం, అయన అలాగే నిలుచున్నారు. నదీతీరంపై గ్రామస్థులు కొంతమంది నిలిబడి నది మధ్యగా నిలిచిఉన్న ఈ యోగియెవరా అని వింతగా చూస్తున్నారు. హిల్లరీ పూర్వంలాగే "ఒకే శక్తిగా అందరం" అనే అరుపుకేకే నేపాలీ మంత్రాన్ని పఠిస్తుండగా అందరం ఒక్కుమ్మడిని ఆ నావను గెంటాము. నావ అడుగు భాగానా డిపెండర్లనుంచాము. మొత్తంమీద నావ కదిలింది, తిరిగి మా ప్రయాణం ప్రారంభమైంది. మూడురోజుల వరకు మింగ్మా ద్రవాహారాన్నే తీసుకున్నారు

ఇంకా వుంది|

ఇటీవల విజయవాడ కొత్తగుళ్ళలో డ్యాన్సర్ పోలవరపు వెంకటసుబ్బారావు కరుణశ్రీ శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రిని సువర్ణఘంటా కంకణంతో సత్కరిస్తున్న దృశ్యం.

చెరబండరాజు చిరంజీవి!

ఏ దేశంలోనైనా. ఏ భాషలోనైనా "సిన్సియర్ రైటర్స్" కొద్దిమందే వుంటారు "రాసేది ఒకటి చేసేది మరోటి" అనే ద్విపాత్రాభినయ శేఖరులు సాహిత్యంలో కోకొల్లలు. ఆ కోవలోకి చెందకుండా రమణారెడ్డి గారన్నట్టు నిజాయితీ ఉపిరిగా బతికి జనాన్ని దేశాన్నీ గట్టిగానూ, మొండిగానూ పట్టించుకున్న విప్లవ కవి చెరబండరాజు అందుకే మన బాటలోని కొద్దిమంది "సిన్సియర్ రైటర్స్"లో చెరబండరాజు ముందు వరసలో నిలుస్తాడు. ప్రమేయంలేని ఎన్నో క్షుద్ర కేసుల్లో బరికింపబడి ఆరోగ్యాన్ని కోల్పోయి మృత్యువుతో పోరాడి పోరాడి చివ్వయి ఎనిమిదేళ్ళకే నూరేళ్ళు నిండిన చెరబండరాజు నిజంగా "నెత్తుటి దీపమే "

దిగంబర కవుల్లో కవితాశక్తిగల కవుల్లో ఒకడుగా ప్రాచీనాదునికి సాహిత్యపిత్తులచే గుర్తింపబడ్డాడు. విప్లవసంతా ఇష్టపడనివారుకూడా చెరబండరాజు కవితా ప్రతిభని ప్రశంసించేవారు.

"అనుభవం మగ్గం మీద నేసుకున్న
అనవాలు పట్టే పంచుంచే చుట్టుకో"

"జడలు కట్టిన శిరోజాల కొనలు
పట్టుకు వేల్లాడుతున్న
పేలు నాయకులు"

"అడుగు అడుగులో నహారా ఎడారి
ప్రపంచంలో ప్రతి ఒక్కడికి
శిస్సు మీద
ఒక్కొక్క హిమాలయం"

మొదటైన కవితోక్తులు చెరబండరాజు కవితా సామర్థ్యాన్ని ఎత్తిచూపుతాయి కవితల నుంచి పాటలవైపు పయనించిన చెరబండరాజు కార్మిక పక్షపాతి. బడుగువర్గాలకి "అస్థానకవి" అయ్యాడు. అతని పాటలు జనం గుండెలో నినదించాయి. "ఏటి కీతా చేసి ఎయిపుట్లు పండించి గంజిలో మెతుకెరగని" బక్కోళ్ళ కడగండ్లను అక్షర బద్ధం చేశాడు. శ్రామికుల్ని దోచుకుంటున్న "క్యాపిటలిస్టు"ల బండారాల్ని బయటపెట్టాడు అందుకే "కొండలు పగలేసినం" పాటలో–

"బంజర్లను నరికినం
బొలాలనూ దున్నినం
మా చెమటలు ఏరులుగా
పంటలు పండించినం
గింజెవడిదిరో
గంజెవడిదిరో"

అంటూ లోగుట్టు బహిర్గతం చేస్తూ విప్లవంమీద ఆశతో "గెలుపుమాదిరో" అని మానవ జన్మ హక్కును చాటుతాడు. వంచనా శిల్పుల దుమ్ముదులుపుతాడు. "మావూరు" "ప్రస్తానం", నవలలు 'గంజినీళ్ళు"నాటకంకూడా చెరబండరాజుకలం బలాన్ని నిరూపించేవే. ఒకానొప్పన్నట్లు కొన్నాళ్లుగా 'ఆస్పత్రే ఇల్లు'గా మారిపోయి మృత్యువుతో నిత్యపోరాటం జరుపుతూ ఈ నెల 2న మరణించాడు. సోమసుందర్ ఒక పీడకు మరణిస్తే వేనవేలు ప్రభవింతురు" అంటారు. అది నిజమే అవుతుందనే ఆశద్వారా ఒక సాహిత్య యోధుడుగా ఆసలైన ప్రజా కవిగా తెలుగు సాహిత్యంలోనే కాదు జనం గుండెల్లో కూడా నిలిచిపోగల చెరబండరాజు అమరజీవి.

—ద్వా. వా. శాస్త్రి

అనంతపురం జిల్లాలో దొంగతనాలు

అనంతపురం, జులై 8 : రుద్రంపేట గ్రామంలో దొంగిలింపబడిన టూల్స్ రెండు పెట్టెలూ ఒక లారీక్లీనర్ ఆఫీసు ఎదుట అమ్మజూపుతుండగా అనంతపురం టౌన్ ఎస్. ఐ. శ్రీ సి. ఎస్. రామమూర్తి తన సిబ్బందితో పాటు వెళ్ళి దాడిచేసి ఆరెస్టు చేసి రిమాండు రిపోర్టులో పాటు, జుడిషియల్ ఫస్టుక్లాసు మెజిస్ట్రేటుముందు హాజరు పరచగా న్యాయస్థానం ముద్దాయికు 9వ తేదీవరకు మేజిస్ట్రేటు శ్రీవాసుదేవ కుమార్ రిమాండు ఛార్జారు. ఇదేరోజున ఆర్. టి. సి. డిపోలో దొంగిలింపబడిన సబ్ అక్సులను అనంతపురం బస్సు స్టాండులో గుజరిషాపు దుకాణం అమ్మజూపుతుండగా శ్రీ రామమూర్తి వారి సిబ్బంది పట్టుకొనిఅనంతపురం స్పెషల్ జుడిషియల్ సెకండు క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుటహాజరుపరుచగా అరెస్టు రిమాండు ఛార్జారు.

4 వేల టన్నుల సిమెంటు గల్లంతు !

అనంతపురం, జులై 8 : అనంతపురం జిల్లా లోతుగడ్డ ఎగువ కాల్వ ప్రాజెక్టు పనిపూర్తి కాకపోవడమే గాక అందులో భాగమైన కొరళ్ళ రిజర్వాయరు పని నత్తనడకలో మన్నది. అధికారు, అనధికార్లు, కంట్రాక్టర్లు, ప్రాజెక్టు ఏరియాలో, సిమెంటు స్మగ్లింగ్ జరుపుచూ కొంతమంది లారీ వోనర్లతో జిల్లాలో ఇతర ప్రదేశములకు బెంగుళూరుకు రవాణా చేసి అమ్ముకున్నారని, యిటీవల సేల్సుటాక్సు డిపార్టుమెంటువారు 10 లారీలు సిమెంటు పట్టుకొని టాక్సు వసూలు చేసి, తరువాత రవాణాలో రాజీ పడినట్లు తెలిసిందని దీన్ని గురించి విచారణ జరిపించాలని ఒకవ్యక్తి ముఖ్యమంత్రి జిల్లాకలెక్టర్లకు పోలీసు సూపరింటెండెంట్‌కు తెలుపుకున్నారు. (కం)

ఆళ్లగడ్డ తాలూకాలో వ్యవసాయ పనులు

ఆళ్లగడ్డ, జులై 8:ఆళ్లగడ్డ తాలూకాలో గత సంవత్సరంకన్నా ముందుగా లోలకరి వానలు కొద్దికొద్దిగా రావడంతో అర్క్ కొద్ద, పత్తిపైర్ల కొరకు విత్తనాలు చల్లుచున్నాయి. కాని రైతులకు వేరుశనగ పంట వేయాలని ఆశతో ఉన్నారు. పేద, మధ్య తరగతి రైతులకు వేరుశనగకాయ అధిక ధరలుండడంతో కొనలేక పోతున్నారు. ఇప్పటికే చాలామంది రైతులు ప్రతి గ్రామంలో సహకార పరపతి సంఘములు, ఎం. వి. నగర్ సమితి వ్యవసాయశాఖ అధికారులు, స్టేటు బ్యాంకు, ఆంధ్రబ్యాంకులకు బుణం సౌకర్యం కోసం దరఖాస్తులను అంద చేసుకుంటున్నారు. ఈ తాలూకాలో లోగడుతెలిపినపంటను అధికంగా పండించాలని రైతులు ఆలోచిస్తున్నారు. తాలూకా మార్కెట్ యార్డులో వేరుసెనగ విత్తనాలు కొనుగోలుకు రైతులు ఆశిస్తున్నారు. అంచేత మార్కెట్టు యార్డు వారు త్వరలో రైతులకు వేరుసెనగ విత్తులు అంద చేయుటకై ప్రయత్నించాలనీ, పేద మధ్య తరగతి వారికి బుణము సకాలంలో అధికారులు అందచేసి ఆదుకోవాలని రైతులంతా విజ్ఞప్తి చేస్తున్నారు. (కం)

ఆళ్లగడ్డ తాలూకాలో జమాబంది

ఆళ్లగడ్డ, జులై 8 : ఆళ్లగడ్డ తాలూకాలో జమాబందికార్యక్రమం జిల్లా కలెక్టరు అనుమతితో తుంగభద్ర ప్రాజెక్టు స్పెషల్ కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ హనుమంతరావుద్వారా జరిగింది తాలూకాలోని 82 గ్రామాల లెక్కల పైసలాంతీ జరిగింది. చాగలమర్రి,ఆళ్లగడ్డ రుద్రవరం, గోస్పాడు, శిరువెళ్ల పీర్కాల గ్రామ అధికారులు లెక్కలు అందజేసి ఎంతో ఆదర్శవంతంగా జమాబంధి కార్యక్రమం జరిగినందుకు, జమాబంది ఆఫీసరు శ్రీ హనుమంతరావు ప్రశంసించారు. జమాబంది కార్యక్రమ నిర్వహణలో గ్రామాలలో రిసెప్షన్ కమిటీ సభ్యులు పూర్తిగా జరిపినందులకు గ్రామ ముఖ్యులకు గ్రామ లెక్కలు సకాలానికి అందించుటకుఎంతో నీటుగా లెక్కలు వుంచినందులకు కారణములకు తాలూకాలోని గ్రామరెడ్డి కరణములకు 38 మందికి రెడియంత్రాలు పాంచినందులకు తహసిల్దారు శ్రీ సత్యనారాయణరావు అభినందించారు. (కం)

రు. 80వేలు విలువ చేసే ఎర్రచందనం పట్టివేత

రాయచోటి జులై 8 : రాయచోటి తాలూకా గడికోట గ్రామ సమీపమున మాండవ్య నదిలో ఇసుకలో దాచి వుంచిన 112 ఎర్రచందనం మొద్దులను రాయచోటి రేంజి ఆఫీసరు శ్రీ ఎన్. జంగమయ్య, వంగిమళ్ళ ఫారెస్టరు శ్రీ ఎన్. హుసేన్‌పీరా, సానిపాయ సెక్షను ఫారెస్టరు శ్రీ డి. సుబ్రమణ్యం తమ సిబ్బందితో కలసిపట్టుకున్నారు. ఇవిసుమారు 4 టన్నుల బరువు వుండవచ్చు. రేంజి ఆఫీసరు శ్రీ జంగమయ్య దర్యాప్తు చేస్తున్నారు. ఈ మొదు లు రు. 80 వేల విలువ చేస్తాయని రేంజి ఆఫీసరు తెలియచేశారు.

40 సీట్లకు 2000 దరఖాస్తులు

జమ్మలమడుగు, జులై 8 : జమ్మలమడుగులో సఫాతనముగా ప్రారంభించిన ఐ. టి. ఐ. కళాశాలల సీట్లకు తాలా రద్దీగా యున్నది. 40 సీట్లకుగాను సుమారు 2000 దరఖాస్తులు వచ్చాయని కళాశాల కమిటి అధ్యక్షులు శ్రీ ఎం. ఎల్. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.



మొదటి బహుమతి రు. 20

ఆత్మార్పణ చేసిన ధీరుడు

ఈ మధ్యకాలంలో విడుదలైన చిత్రాలలో "నివురుగప్పిన నిప్పు" చిత్రంలోని ఒకసన్నివేశం నాకు చాలా బాగానచ్చింది.

తన కన్నకొడుకు నేరస్థుడుగా పురికంబంఎక్కటం సహించలేని తండ్రిగా శివాజీగణేశన్, తన కొడుకుచావుకి తన మేనల్లుడు కారణమనుకొని అతనిని చంపడానికి వస్తాడు.

అపుడు అక్కడ తనఅల్లుడు ఎంతచెప్పినా వినడు. అక్కడ మామా అల్లుళ్ళనటన, సంబాషణలు అద్భుతం. శివాజీగణేశన్ నటనకి. దీటుగా జగ్గయ్య కించుకంఠంలోనుండి వెలువడిన ప్రతిమాట బాగా నచ్చింది.

చివరకు తన కొడుకుచావుకు తనకొడుకే కారణమని. తనఅల్లుడు ఏతప్పు చేయలేదని తెలుసుకొని. తననుతాను ఆత్మార్పణ చేసుకొనే సన్నివేశం చిత్రం మొత్తంలో ఎంతో నచ్చింది.

పి. వి. రామారావు.
చీరాల

ద్వితీయ బహుమతి రు. 15

"ఆడపిల్లల తండ్రి"

ఆడపిల్లల తండ్రి ఆడపిల్లల పెళ్ళి చేయడానికి ఏవో అబద్ధాలు చెప్పి ఆడపిల్లల పెళ్ళిచేయడమే కర్తవ్యమైనట్లుగా చిత్రీకరించబడింది ఈ చిత్రంలో సత్యనారాయణ ధరించిన పాత్ర.

"పెళ్ళిళ్ళ పేరయ్య" చిత్రంలో ఆడపిల్లల తండ్రిపాత్ర ధరించిన సత్యనారాయణ నటన ఈ చిత్రానికి ప్రాణమనే చెప్పాలి

గిరిబాబుచే మోసగించబడిన తర్వాత తనను పెళ్ళిచేసుకోమని అడుగుతుంది అరుణ. గిరిబాబు అందుకు అంగీకరించక పోవడంతో ఆత్మహత్యకు పాల్పడుతుంది అరుణ. అరుణను రక్షించిన చంద్రమోహన్ నారాయణరావులతో మాట్లాడుతూ సత్యనారాయణ "నేను బియ్యం వర్తకుడ్ని అడపిల్లలకు కిట్నాలు జవ్వలేక మీవద్ద కిట్నాలు తీసుకొని వారితో వివాహం జరిపిద్దామని నలుగురు అమ్మాయిల పెళ్ళిళ్ళు ఒకేసారి జరగకపోతే నేను చచ్చిపోతానని కోయదొరతో అబద్ధం చెప్పించింది నేనే" అంటాడు ఈ సన్నివేశంలో సత్యనారాయణ ప్రదర్శించిన హావభావాలు మరుపురానివి'

ఎమ్ జ్యోతికుమార
విజయనగరం

తృతీయ బహుమతి రు. 10

కుమారునికి తండ్రి హితవు

'నాకు నచ్చిన సన్నివేశం' 1-7-82న విడుదలైన "గోపాలకృష్ణుడు" చిత్రంలోనిది

గోపాలకృష్ణుడు (నాగేశ్వరరావు) తన తండ్రి విమానాశ్రయము నుండి నేరుగా అతిథి గృహమునకు తీసుకొనివచ్చి తన కోడలు (సుజాత) చివరి కేన్సరీ గురించి ఏ తండ్రి ఏ కుమారునికి చెప్పలేని విషయాన్ని తండ్రిగా (నాగేశ్వరరావు) నవ దంపతులుపడే తపనను అర్థంచేసుకొని గూడా విన్నవించిన పుట్టం నన్నెంతో పుత్తేజపరచింది. ఎంతటి జటిల సమస్యలు తెలిసినా మనోనిబ్బరం కోల్పోకూడదని తన కుమారుని హెచ్చరించిన తీరు యీ చిత్రంలో ఒక ప్రత్యేకాకర్షణ అని చెప్పుటకు సందేహించబోను

వి మోహనరావు
తిరుపతి

పేరిణి శివతాండవం

భారతీయ నృత్యకళామతల్లికి తెలుగునృత్య కళావేత్తలు తీర్చిదిద్దిన సింధూరతిలకం "పేరిణి శివతాండవం"ఇది ఏకైక వీరరసప్రధాన్యతగల నాట్యం. కాకతీయులు శివభక్తులు శివపేరణగా ఈ నృత్యాన్ని శివాలయాల్లో వుత్సవ సందర్భాలలో జరిపేవారు. కాకతీయ గణపతిదేవ రుద్రమదేవి ప్రతాపరుద్ర– మహారాజులకాలలో ఈ నృత్యం ప్రధానాన్ని పొందింది. కాకతీయుల సేనాపతి జాయప్ప. గొప్ప వీరుడే కాకుండా పరిణతిపొందిన నర్తకుడు. అతడు కుంటయామాత్యుడనే నాట్యాచార్యునివద్ద నృత్యకళను అభ్యసించి, ఆనాటి నృత్యకళపై నృత్యరత్నావళి' అనే సుప్రసిద్ధగ్రంథాన్ని రచించాడు. అందులో ఆనాటి నృత్యకళారీతులు పొందపరచబడ్డాయి. ఆ గ్రంథం ఆధారంగా, విశిష్ట పరిశోధనగావించిన నటరాజ రామకృష్ణ ఆనాటి నృత్యకళా వైభవాన్ని పునరుద్ధరిస్తూ "పేరిణి శివతాండవము"ను తిరిగి వెలుగులోకి తీసుకువచ్చారు.

కాకతీయసైన్యాలు సమరరంగానికి వెళ్ళేటప్పుడు సమరోత్సాహంతో "రుద్రపేరణ"గాకూడా ఈ నృత్యాన్ని చేసేవారు. ఈ నృత్యకళారీతిలో విశిష్టతఎమిటంటే యిది కేవలం పురుషులచే చేయబడుతుంది.

ఓంకార శబ్దం నేపథ్యంగా కొనసాగే "శివతాండవము"రసజ్ఞుల హృదయాలను జలదరింపచేస్తుంది. ఈ నృత్యాన్ని "పేరిణియింటర్నేషనల్" కళాకారులచే నటరాజరామకృష్ణ తెలుగునాట ప్రదర్శిస్తున్నారు. ఈ నృత్యానికి మృదంగం వాయించేవిమిత్తం ఔత్సాహిక కళాకారులకు శిక్షణ యిచ్చేవుద్దేశ్యాన్ని నటరాజ రామకృష్ణ వెల్లడించారు. ఇందుకుగాను ఔత్సాహిక కళాకారులకు నెలకు 300 రూపాయలతన వుపకార వేతనంకూడా యిస్తామన్నారు. దీనికి సంబంధించిన వివరాలను నృత్యకళా అకాడమీనుండి పొందవచ్చును. త్వరలోనే ఈ నృత్యాన్ని విదేశాలలో ప్రదర్శించడానికి ఏర్పాట్లు చురుకుగాసాగుతున్నాయి.

—కశింకోట ప్రభాకరదేవ్.

పేరిణి శివతాండవం నృత్యభంగిమ

యన్.టి.ఆర్. రాజకీయాల పరిశీలన

నటరత్న: మక్కళ్ తిలకం: రామాయణంలో పిడకల వేట

రచన: నాటి "ఆంధ్రప్రభ శాస్త్రి"

★ ధర: రు. 3/-

ఇందులో ఇంకా. . .
తెలుగుదేశం: "తెలుగుదేశం:" తెలుగువారి తెనుగు
నటరత్న: నటన: నాటకీయత: హనుమంతునిముందు కుప్పిగంతులు
"తెలుగుదేశం": తిరపతిరభస: అరిగిపోయిన గ్రామఫోను రికార్డు

* పుస్తక విక్రేతలకు 25% కమిషన్. 10 కాపీలకు తక్కువ ఆర్డరు అంగీకరించబడదు. సొమ్ము ముందుగా పంపాలి.
* ఎడగా కాపీలు కోరేవారు రిజిస్టర్డు పోస్టు ఖర్చుల కింద అదనంగా రూ. 3.50 పంపాలి.

ప్రతి ఒక్క ఓటరూ చదివితీరవలసిన 'వ్యాసవిశేషం'
("పుస్తకం .. పరహస్తం గతం గతః" అన్నారుగాని, కొని చదివిన ప్రతి ఒక్కరూ, ఎంత ఎక్కువమందిచేత చదివించితే తెలుగుదేశానికి అంతమంచిది)

For trade terms, contact
Cards Crafts Classics
8 State Bank Street, P.B. No. 2421, Madras-600 002
Grams: "GREETCARDS" Phone: 83792

మీ స్నానమునందు ఒక క్రొత్తదనము నిచ్చు సబ్బు ప్రేమ్

క్రొత్త

సుకుమారమైన మీ చర్మ సౌందర్యమునకు ప్రేమ్. దీని పరిమళము స్వచ్ఛమైన నురగ మీ శరీరమును ఆహ్లాదింపజేయును

మీ శరీరమునకు మృదుత్వమునిచ్చు సబ్బు-ప్రేమ్.

Imageads M-AP1512

శాసన మండలిలో 8 స్థానాలకే కాంగ్రెస్ (ఐ) పోటీచేసే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జూలై 8:

ఆంధ్రప్రదేశ్ శాసనసభ సియోజక వర్గం నుండి శాసన మండలికి జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో మొత్తం 10 స్థానాలకుగాను. 8 స్థానాలకు కాంగ్రెస్ (ఐ) పార్టి అధికార పక్షాభ్యర్థులను నిలబెడుతుందని తెలుస్తోంది.

శాసనసభ నుండి రాజ్యసభకు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో కలిగిన అనుభవం దృష్ట్యా, ఇప్పుడు 9 స్థానాలు గెలవ గలిగినప్పటికీ. రస్థానాలకే పోటీ చేయాలని పి.సి.సి (ఐ) వర్గాలు భావిస్తున్నాయి.

శాసన సభలో ప్రతిపక్షాలకు వున్న బలం (అన్ని పార్టీలు కలిసి) 27. జనతా పార్టీకాక అన్ని పక్షాలూ. ప్రజా క్షేత్రలో ఎక్కువ సంఖ్యలు లేవు. కాబట్టి ప్రతిపక్షం ఒక స్థానం గెలుచుకునే అవకాశం వుంది.

కాగా రాజ్యసభ ఎన్నికల్లో 6స్థానాలు గెల్చుకోగల అవకాశముంది. కాంగ్రెస్ (ఐ) పార్టి 5 స్థానాలనుమాత్రం గెల్చుకుంది. అందులో రవ స్థానం 6 వ లెక్కింపులో లభించింది.

ఇప్పుడు శాసనమండలికి, శాసనసభ సియోజకవర్గమండి ఆరికే ఎన్నికల్లో స్థానాలలో కాంగ్రెస్ (ఐ) పార్టీ ఆధిపత్యం వుండి వున్నది.

శాసనమండలి ఎన్నికల్లో ది బ్బ ప్రధానపాత్ర వహిస్తుందని, ఆ వ్యూ హ రచనలు త్యాపించాయి. కాంగ్రెస్ (ఐ) పార్టి 8 స్థానాలకు పోటీ చేస్తుందనే భావంతో. పార్టీ టికెట్లకోసం సుమారు 300 మంది పి. సి. సి (ఐ) కి దరఖాస్తులు పెట్టుకున్నారు. దరఖాస్తుదారులు అగ్రవర్ణాలవారైతే రు 500. షెడ్యూల్ కులాలు, తెగలవారైతే రు 250 ఫీజుగా చెల్లించాలి ఈడుమము తావనుచేయరు.

ఈ దరఖాస్తులు ఎవ్వరు అధిష్ఠాన వర్గం పరిశీలిస్తుందో ఎవరికీ తెలియదు. నామినేషన్లు దాఖలుచేసే గడువు ఈ నెల 16వ తేదీతో ముగుస్తుంది. 27 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో తిరిగి సీట్లు రావని భీతిచెందుతున్న కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యులు పార్టి అభ్యర్థులకు వ్యతిరేకంగా వోటు చేయగలరని పరిదంతులు వ్యాపించాయి.

శ్రీయుతులు అల్లూరి బాపిరాజు, చేగోలు హనుమయ్య, వై. మహాలింగరెడ్డి, వద్దే నాగేశ్వరరావు, గుణుపాటి రామచంద్రారెడ్డి, శ్రీమతి జె. ఎం. రాజమణి దేవి, ఆర్. ముత్యం రెడ్డి, తాడెపల్లి మునలయ్య (ఇం. కాం.) కె. ఎల్ మహేంద్ర (కమ్యూ) రొండా నారపరెడ్డి (కాంగ్రెస్. ఎస్) పదవీకాలం ఈ నెల 27 వ తేదీతో ముగుస్తుంది.

కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులలో పాత వారికి స్థానం లభించక పోవచ్చని అంటున్నారు. శ్రీ అల్లూరి బాపిరాజు, శ్రీ చేగోలు హనుమయ్య, రెండు దఫాలు శాసన సభ్యులుగాను, ఒక దఫా శాసన మండలి సభ్యులుగాను వున్నారు. శ్రీ వద్దే నాగేశ్వర రావు శ్రీ గుణుపాటి రామచంద్రారెడ్డి శ్రీమతి రాజమణి దేవి గార్లు రెండు దఫాలు శాసన మండలి సభ్యులుగా వున్నారు.

శ్రీ ఆర్ ముత్యం రెడ్డి రెండున్నర సంవత్సరాలు మాత్రమే శాసనమండలి సభ్యుడుగా వున్నారు, ఆయన శ్రీ టి. అంజయ్య కోసం రాజీనామా పేట శాసనసభ స్థానాన్ని విడిచిపెట్టి శాసన మండలికి ఎన్నికయ్యారు. ఆయన ప్రస్తుతం మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షులుగా వుండున్నారు. అందువల్ల, జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఎవరు అనే విషయం నెల రోజుల్లో అమలులోకి రానున్నందున శ్రీ ముత్యం రెడ్డికి తిరిగి శాసన మండలి అభ్యర్థిత్వం లభించక పోవచ్చని, అంటున్నారు.

శ్రీ తాడెపల్లి మునలయ్య 5 ఏళ్ళ నుండిమాత్రం శాసనమండలి సభ్యుడుగా వున్నారు. ఆయనకు శాసనమండలి సభ్యత్వం ఒక దఫా మాత్రం, అదివా 6 ఏళ్ళలేకుండా పూరి అవుతోంది. ఆయన శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా వుండిగా పి. సి. సి. (రెడ్డి కాంగ్రెస్) అధ్యక్షుడుగా వున్నారు. అలస్యంగా ఇందిరా కాంగ్రెస్ లో చేరారు. ఆయనకు తిరిగి అభ్యర్థిత్వం లభించడం లేదికాని పదవికాదని రాజకీయవర్గాలు పేర్కొన్నాయి.

గత నవంబర్ లో శ్రీ టి. అంజయ్య ముఖ్యమంత్రిగావుండగా, స్థానిక సంస్థల నియోజకవర్గాలనుండి శాసనమండలికి ఎన్నికలు జరిగాయి. వెనకటిదిన తరగతులకు సరియైన ప్రాతినిధ్యం యివ్వలేదని అప్పుడు మంత్రి శ్రీ ఎం. మాణిక్ రావువదలి రాజీనామా చేశారు. అప్పుడు మంత్రులుగా వున్న శ్రీ జగన్నాథరావు (ప్రస్తుత ఉపముఖ్యమంత్రి) శ్రీ కే కేశవరావు (ప్రస్తు) విద్యాశాఖ మంత్రి) కూడా రాజీనామా చేస్తామని బెదిరించారు.

శాసనసభ నియోజక వర్గం నుండి శాసనమండలికి ఎన్నికైనప్పుడు వెనకబడిన వర్గాలకు అధిక ప్రాధాన్యం యిస్తామని అప్పుడు శ్రీ అంజయ్య ఇచ్చిన హామీలో శ్రీ మాదన్ రావు రాజీనామాను. శ్రీజగన్నాథరావు, శ్రీ కేశవరావు బెదిరింపులను ఉపసంహరించు కున్నారు.

ఇప్పుడు అధికారం ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామన్ పై వదిలి పీడన్నిటినీ ఆయన ఎలా సర్దబాటు చేసుకువస్తారో చూడవలసి వుంది.

గవర్నరు చే నామినేట్ చేయబడిన వున్న నలుగు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయడంలో అధిష్ఠాన వర్గం ముఖ్యమంత్రికి స్వేచ్ఛ యివ్వగలదని అంటున్నారు.

టికెట్లకోసం పి.సి.సి (ఐ)కి దరఖాస్తులు చేసిన అభ్యర్థులు చాలమంది అప్పుడే న్యూఢిల్లీ చేరుకున్నారు.

వరంగల్ లో కంటి ఆస్పత్రి

వరంగల్లు, జూలై 8:

వరంగల్లులో ఈ ఏడాది కోటిరూపాయల ఖర్చుతో ప్రాంతీయ కంటి ఆస్పత్రి నెలకొల్పుతున్నారు. మహాత్మా గాంధీ స్మారక ఆస్పత్రిని ప్రాంతీయ ఆస్పత్రిగా అభివృద్ధిచేస్తారు.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ మదన్ మోహన్ ఇక్కడ తన అభినందన సభలో ఈ ప్రకటన చేశారు.

ప్రజల కోర్కెదృష్ట్యా ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిని ఇప్పుడున్నచోటునుంచి తరలించబోమని కూడా ఆయన హామీ ఇచ్చారు. హామీ కొండలోని ప్రసూతి ఆస్పత్రిని కూడా ఉన్నచోటునుంచి మార్చబోమని ఆయన చెప్పారు. రైల్వేగేటు ఉరుసు, కరీమాబాద్, రంగశాయిపేట పోర్ప్రాంతాల్లో పేదప్రజలకోసం మరో ప్రసూతి ఆస్పత్రిని బాట్ పేషంట్ చికిత్సా సదుపాయంతో నెలకొల్పనున్నట్లు కూడా ఆయన తెలిపారు.

వరంగల్లు పట్టణంలో ఈ ఏడాది బాలల ఆస్పత్రి కూడా నెలకొల్పనున్నట్టు ఆయన ప్రకటించారు.

అగ్ని ప్రమాదంలో ఆరుగురి సజీవ దహనం

హర్దోయ్, జూలై 8:

హోమాదీ క్షేత్రాలో సంభవించిన అగ్ని ప్రమాదంలో ఆరుగు మనుషులు సజీవుడా కాలిపోయారు. కొన్ని దుకాణాలు, 12 ఎకరాలు అగ్నికి ఆహుతయ్యాయి. రు. 5లక్షల విలువచేసే ఆహారధాన్యాలు అస్తిపాస్తులు బూడిదయ్యాయి.

ఇక్కడి నుంచి వెళ్లిన అగ్నిమాపక దళంవారు మంటలను ఆర్పారు.

ఇస్రాయేల్ కాన్సుల్ అవాంఛనీయుడుగా భారత్ ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 8

బొంబాయిలోని ఇస్రాయేలీ కాన్సుల్‌ను అవాంఛనీయ వ్యక్తిగా భారత ప్రభుత్వం ప్రకటించింది. 48 గంటలలో దేశం విడిచి పోవలసిందిగా ఆయన్ను కోరడమైంది.

మాడ్రిడ్, జూలై 8:

స్పానిష్ ప్రధాని శ్రీ కాల్వో సొటెలో అధికారం పక్షం డెమోక్రాటిక్ సెంటర్ యూనియన్ పార్టి నాయకత్వానికి రాజీనామా చేశారు. పార్టిలో సైద్ధాంతిక విభేదాల కారణంగా ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తున్నప్పటి. ఇది డెమోక్రాటిక్ సెంటర్ యూనియన్ పార్టి విచ్ఛిన్నానికి నాంది అని భావిస్తున్నారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, జూలై 8:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

కిరాణా:

సుదేశ పామాయిల్	రు. 305.00
కొత్త నూనె	రు. 220.00
హంస కొత్త నూనె	రు. 215.00
సాంబారు పామాయిల్	రు. 340.00
కొత్త నూనె	రు. 260.00
గోధుమలు ఐస్వీ	రు. 265.00
శర్బతి	రు. 250.00
తొవ్వలు వర్షపు	రు. 165.00
తొవ్వలు తెల్లవి	రు. 230.00
మొక్కతొవ్వలు లోకరి	రు. 150.00
రాగులు	రు. 120.00
పప్పులు	రు. 122.00
పెసలు	రు. 350.00
అముదాలు	రు. 330.00
నువ్వులు	రు. 700.00
వేరుసెనగ కొమ్ములు పొట్టివి	రు. 450.00
పొడుగువి	రు. 270.00
ఎండు మిరప మేలురకం	రు. 1075.00
బోల్డు	రు. 750.00
ఉల్లిపాయలు	రు. 90.00
ధనియాలు	రు. 550.00
చింతపండు	రు. 750.00

బెల్లం:

అనకాపల్లి రకం	రు. 310.00
విజయవాడ రకం	రు. 210.00

10 కిలోల కూరగాయల ధరలు:

హిస్సాంగంజి—

బంగాళాదుంపలు	రు. 15.00
టమాటాలు	రు. 21.00
బెండకాయలు	రు. 10.00
వంకాయలు	రు. 11.00
పచ్చిమిర్చి	రు. 28.00

సికింద్రాబాద్:

టమాటాలు	రు. 18.00
బెండకాయలు	రు. 8.50
వంకాయలు	రు. 14.00
పచ్చిమిర్చి	రు. 26.00

వళ్ళమార్కెట్‌లో ధరలు:

అరటిపళ్ళు గెల పచ్చివి	రు. 36.00
ఆపిల్ 100	
రాయల్ డెలిషియస్	రు. 220.00
మోసంబి 100కి	రు. 28.00
పపాయా	రు. 18.00

రాజ్యసభ నామినేషన్లకు రాజకీయవాదులు అర్హులుకారా?

న్యూఢిల్లీ, జూలై 8:

రాజ్యసభ 244 మంది సభ్యులలో వాలుగు నామినేటెడ్ స్థానాలను ఇప్పటికి కూడా ఖాళీగా అట్టిపెట్టడం ఒకయిపై రకరకాల ఊహాగానాలు చేస్తున్నారు. రాజ్యసభలోని మూడింట ఒక వంతు సభ్యులు ప్రతి రెండేసి సంవత్సరం సభ్యత్వం కోల్పోతారు. ఇదే క్రమంలో ఏప్రిల్ రెండవ తేదీన 12 మంది నామినేటెడ్ సభ్యులలో నలుగురు ఇతర 68 మంది సభ్యులతో కలిసి సభ్యత్వం గడువు పూర్తి చేసుకొన్నారు. నాలుగు నామినేటెడ్ స్థానాలను భర్తీకు పెట్టి మిగిలిన 68 స్థానాలకు ఎన్నికల కమీషన్ ఎన్నికలు జరిపింది. దీనికి ముందు నామినేటెడ్ సభ్యుల స్థానాన్ని భర్తీ చేయడానికి ప్రభుత్వం మార్చిలోనే రాష్ట్రపతికి పేర్లు పంపిస్తే రాష్ట్రపతి వారిని నామినేట్ చేస్తారు. కాని ఈ సారి మంత్రివర్గం పంపిన పేర్లను పునరాలోచించి పంపించాలని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి తిప్పి పంపించి పేరునట్టు తెలిసింది

రాజ్యాంగంలో 80 నెంబర్ క్లాజు రాష్ట్రపతికి రాజ్యసభలో 12 మంది సభ్యులనునామినేట్ చేసేఅధికారంఉంది.

దీనిలోపాటు సాహిత్యం, కళలు, విజ్ఞాన, పరిపాలన రంగాలలో ప్రాముఖ్యతనంతరించుకొన్నవారిని నామినేట్ చేయాలన్న షరతు పెట్టారు.

ప్రభుత్వం ప్రతిపాదించిన వ్యక్తులు రాజకీయ ప్రముఖులైనందున వారిని నామినేట్ చేయడం సబబుకాదని అని రాష్ట్రపతి శ్రీ రెడ్డి తెలిపారు.

శ్రీ రెడ్డి ఈ అభ్యంతరం లేవనెత్తినందున ప్రభుత్వం నిర్ణయించిన పేర్లను కొత్త రాష్ట్రపతి సమక్షంలో పెట్టనున్నట్లు తెలిసింది.

ప్రతి రాజకీయ నాయకుడు మొదట పరిపాలనేతరుడనని, అందువల్ల వీరినామినేషన్‌పై అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని. ఇంతవరకు ఈ విధమైన అభ్యంతరం ఎవరూ తెలుపలేదనీ శ్రీ రెడ్డి మణేపరు రంగారెడ్డి రెండుసార్లు నామినేట్ చేశారనీ, ఇంతకంటే ప్రమాణం మరేంకావాలని ప్రభుత్వం అభిప్రాయం ఏమైనప్పటికీ జూలై 25వ తేదీన కొత్త రాష్ట్రపతి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత రాజ్యసభలో సభ్యులను నామినేట్ చేయవచ్చునని భావిస్తున్నారు.

బొంబాయి మేయర్, 70 మంది కార్పొరేటర్ల అరెస్టు, విడుదల

బొంబాయి, జూలై 8:

బొంబాయి మేయర్ డాక్టర్ పి. ఎస్. పటేల్ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యులు మరి 70 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని ఆజాద్ మైదాన్ పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళారు.

తర్వాత, పోలీసు రిమాండ్ దరఖాస్తులోపభూయిష్టంగా ఉన్నందున వెంటనే విడుదలయ్యారు.

ఇక్కడి నుంచి వెళ్లిన అగ్నిమాపక దళంవారు మంటలను ఆర్పారు.

బొంబాయి నూలు మిలు కార్మికుల ఎదిలి పాసుభూతగా విధి పనివాలయంలోని విశ్రాంతి గదిలో బైఠాయించి నిరసనకి ప్రారంభించారు.

మహారాష్ట్ర హోంశాఖ సహాయ మంత్రి డా॥ శ్రీకాంత్ జిచ్కర్ నగర మేయర్‌ను, ఇతర కార్పొరేటర్లను విశ్రాంతిగదిలో కలుసుకొని 40నిముషాల సేపు చర్చలు జరిపారు. విశ్రాంతిగదిని ఖాళీ చేయవలసిందిపి మంత్రి అభ్యర్థించారు, సమ్మెను విరమించి పనిచేయడానికి వెళ్లాలని వారిని ఆదేశించారు.

అరెస్టయిన ముగ్గురు కార్పొరేటర్లు ఒక్కొక్కరు మినహా అందరూ ప్రతిపక్షానికి చెందిన వారు, ఆ ఒక్కరూ ఇందిరా కాంగ్రెస్‌కు చెందిన శ్రీమతి వనితా సామంత్. గత జనవరి 18 న రెండు లక్షల నూలు మిల్లు కార్మికుల విరవధిక సమ్మెకు పిలుపు యిచ్చిన డా॥ దత్తా సామంత్ శ్రీమతి వనితా సామంత్ భర్త.

శ్రీ రెడ్డి ఈ అభ్యంతరం లేవనెత్తినందున ప్రభుత్వం నిర్ణయించిన పేర్లను కొత్త రాష్ట్రపతి సమక్షంలో పెట్టనున్నట్లు తెలిసింది.

ప్రతి రాజకీయ నాయకుడు మొదట పరిపాలనేతరుడనని, అందువల్ల వీరినామినేషన్‌పై అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని. ఇంతవరకు ఈ విధమైన అభ్యంతరం ఎవరూ తెలుపలేదనీ శ్రీ రెడ్డి మణేపరు రంగారెడ్డి రెండుసార్లు నామినేట్ చేశారనీ, ఇంతకంటే ప్రమాణం మరేంకావాలని ప్రభుత్వం అభిప్రాయం ఏమైనప్పటికీ జూలై 25వ తేదీన కొత్త రాష్ట్రపతి ప్రమాణస్వీకారం చేసిన తర్వాత రాజ్యసభలో సభ్యులను నామినేట్ చేయవచ్చునని భావిస్తున్నారు.

కాల్‌గర్ల్స్‌ను సరఫరాచేసే దంపతుల ముఠా

న్యూఢిల్లీ, జూలై 8:

ఢిల్లీలోని గెస్ట్‌హౌస్‌కు కాల్‌గర్ల్స్‌ను సరఫరాచేసే ముఠాను వేర పరిశోధన శాఖ పోలీసులు బయటకు లాగి ఇందులో సంబంధమున్న భార్యాభర్తలను, ఇద్దరు పురుష బాలికలను అరెస్టు చేశారు.

శకర్‌పూర్ వివాసి 32సంవత్సరాల మదన్ మోహన్‌పూర్ అతని భార్య శ్రీమతి విమల అనేక రోజులుగా కాలిగర్ల్స్‌ను సరఫరా చేసున్నట్లు సమాచారం అందిందనీ, పోలీసులు తమ మనిషికి మారువేషం వేయించి మండర్‌నగర్ ప్రాంతంలోని ఒక ప్రదేశానికి ఇద్దరుపురు బాలికలను వంపవలసిందిగా అదిగించామనీ, మదన్ మోహన్ ఇద్దరు బాలికలను రు. 800 చొప్పున కుదిర్చారనీ వీటిలో చెరొకటి వందలు తమ కమీషన్‌గా పెట్టుకున్నారని పోలీసులు తెలిపారు.

అరెస్టయినవారిలో డెహ్రాడూన్ నివాసులు 21 సంవత్సరాల సునీత, 20సంవత్సరాల బలజీందర్ కౌర్ ఉరఫ్ అల్కా ఉన్నారనీ, బొంబాయాం క్రితం సునీత ఢిల్లీవచ్చిందనీ, ఆమె ఈవ్యవహారంలో బోలెంత డబ్బు సంపాదించుకొని విలుతిస్తోన్నారు కూడా పోతున్నదని శ్రీ సహాయ్ తెలిపారు.

కొంతకాలంక్రితం శ్రీమతి విమలను లక్ష్మీనగర్‌ఎక్సటెన్షన్‌లో ఒక కేసుతో సంబంధం ఉన్న ఆరోపణపై పట్టుకొన్నారనీ, ఆమె అద్దె ఇంటిలో మూడు నలుగు నెలలవరకు ఉండి ఆ తర్వాత మకాం మార్చివుంటుందనీ శ్రీ సహాయ్ తెలిపారు పోలీసు వారిని ప్రశ్నిస్తూ. కేసు దర్యాప్తు చేస్తున్నారు. (పా. వ)

బొంబాయి నడిబొడ్డున సాయుధ దోపిడీ

బొంబాయి, జూలై 8:

పబ్లిక్ వర్క్స్ శాఖ సబ్ డివిజనల్ ఇంజనీర్ గుమాస్తా నుంచి సాయుధ ముఠా సభ్యులు మంగళవారంనాడు లక్ష 27 వేల రూపాయలు దోచుకున్నారు. మధ్య బొంబాయిలోని కోదర్ రోడ్డులో ఈ సంఘటన జరిగింది.

ఈ గుమాస్తా చౌకీదారుతో కలసి ఆఫీసుకు కారులో వెళ్తుండగా దుండగుల ముఠా మరో కారులో వెంటాడి కాల్పులు జరిపింది. కాల్పుల్లో చౌకీదారు గాయపడ్డాడు. కారు డ్రైవరును వారు కత్తితో గాయపరిచారు తర్వాత డబ్బున్న సంచిని లాక్కొని పారిపోయారు

పోలీసులు ఇప్పటి వరకు ఎవరినీ అరెస్టు చేశారు

"ఎ. పి. స్టీల్స్"ను కేంద్రం నిర్వహించే ప్రతిపాదన

న్యూఢిల్లీ, జూలై 8:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎద్దుమంది ఆచరణ యోగ్యమయిన ప్రతిపాదన ఏదయినా అందితే ఎ. పి. స్టీల్స్ లిమిటెడ్ సంస్థను స్వాధీనం చేసుకోవడం గురించి కేంద్రం ఆలోచిస్తుందని ఉక్కు-గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ చరణ్‌జిత్ చన్నా రాజ్యసభలో శ్రీ జి. ఎం. షేక్ కు ఇచ్చిన లిఖిత సమాధానంలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో వున్న కాలంలో కలిగిన నష్టాలు అప్పులు కేంద్రం భరించవలసిందని ఉక్కుశాఖ అభిప్రాయపడుతున్నట్లు పేర్కొన్నారు.

ఇస్రాయెల్ దాడిలో భారతీయుని స్మృతి

న్యూఢిల్లీ, జూలై 8:

ఇటీవల లెబనాన్‌పై జరిపిన దాడిలో లెబనాన్‌లో ఒక భారతీయుడు మరణించినట్లు లోక్‌సభలో విదేశాంగ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు తెల్పారు.

భారతీయులకు కావలసిన సహాయం అంతటిని అందజేయవలసిందిగా భారత రాయబార కార్యాలయాన్ని ఆదేశించినట్లు అయన తెల్పారు.

సరళాబెన్ కాలధర్మం

అల్మోరా, జూలై 5.

మహాత్మాగాంధీ సాన్నిహిత్యం గల కాథరిన్ మేరీ హెలమన్ 8వ తేదీ ఉదయం చనిపోయారు. ఆ మె మ సరళాబెన్ అని వ్యవహరించే వారు. ఆమె వయసు 82 ఏండ్లు ఆమె లౌకిక దేహాన్ని "కౌసాని" అనే పర్వతయాత్రా కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడి ఆమె నెలకొల్పిన ఆశ్రమం మరియు విద్యాలయం వున్నాయి.

పార్లమెంటుముందుకార్మికప్రదర్శన

న్యూఢిల్లీ, జూలై 8:

రేపు కేంద్ర కార్మిక సంఘాల జాతీయ ప్రచార కమిటీ పిలుపు మేరకు దేశం నుంచి ఢిల్లీ విభాగానికి చెందిన వేలాది కార్మికులు పార్లమెంటు ముందు పెద్ద ప్రదర్శన జరిపారు

కార్మిక ఉద్యమాన్ని "అణచడానికి" కాంగ్రెస్ (ఐ) పార్లమెంటులో ప్రతిపాదించిన "కార్మిక వ్యతిరేక దుష్టమైన బిల్లును" ఉపసంహరించాలని ప్రదర్శకులు డిమాండ్ చేశారు.

సి ఐ టి యు ఎ ఐ టి యు.సి, హింద్ మజ్దూర్ సభ, భారతీయమజ్దూర్ సంఘ్, యు.టి.యు.సి యు.టి.యు. (లెనిన్ సరణి) ఐ యన్.టి.యు.సి. (నారాయణ్) నాయకులు ప్రదర్శకులనుద్దేశించి ప్రసంగించారు

మండే ఎండలో వేలాది కార్మికులు బోర్డర్లకు ఊరేగింపుగా వెళ్ళారు. అసువులుగా జీతం లేకుండా పనిచేస్తున్న రెండున్నర లక్షల బొంబాయి కార్మికులకు మద్దతు ప్రకటిస్తూ వారు నినాదాలు చేశారు.

కార్మిక వర్గం వ్యతిరేకిస్తున్న నాలుగు బిలులు ఇవి: పారిశ్రామిక వివాదం(సవరణ)బిల్లు, కార్మిక సంఘాల (సవరణ) బిలు అస్పత్రులు మరియు ఇతర సంస్థల (వివాదాలపరిష్కారం) బిల్లు, పేమెంటు చెల్లింపు (సవరణ) బిల్లు

దేశంలో ట్రేడ్ యూనియన్ హక్కులకు ఈ బిలులు మంగళం పాడితాయని ఎ.ఐ.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రజిత్ గుప్తా అన్నారు.

1978 సం॥ జనతా ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన పారిశ్రామిక సంబంధం బిల్లుకు ఈ బిల్లులో సవరణలు అవి. అప్పట్లో ఐ యన్.టి.యు సి. కూడా దానిని వ్యతిరేకించిందని శ్రీ గుప్తా అన్నారు.

పారిశ్రామిక వివాదాల (సవరణ) బిలు 1978 సం.ని మంత్రి కోర్కు తెచ్చిన తిద్దుపు ఉల్లంఘిస్తున్నదని, 'వర్క్‌ఫోర్స్' అనే పద నిర్వచనం క్రిందకు అస్పత్రులు విద్యాసంస్థలు కూడా వస్తాయని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్నదని జి.యం యస్. నాయకుడు శ్రీ రామ్‌దాస్ సింగ్ చెప్పారు. ఆస్పత్రులు, ఇతర సంస్థల (వివాదాల పరిష్కారం)బిల్లు అనంతర్లో పనిమ్మెలు నిషేధిస్తున్నదని, బలవంతపు మధ్యవర్తిత్వం విధిస్తున్నారని ఆయనఅన్నారు.

పేమెంటు చెల్లింపు (సవరణ) బిల్లు ఆరుగురి సభ్యులతో ఏర్పడిన కమిటీ ఆధ్వర్యంలో ఈ బిల్లు రూపొందింది. ఆ కమిటీ ఛైర్మన్ శ్రీ అరుణ్ జైట్లీ. ఆయన ఢిల్లీ విభాగానికి చెందిన పార్లమెంటు సభ్యుడు. ఈ బిల్లు ప్రకారం ఒక స్థానం గెలుచుకునే అవకాశం వుంది.

కాగా రాజ్యసభ ఎన్నికల్లో 6స్థానాలు గెల్చుకోగల అవకాశముంది. కాంగ్రెస్ (ఐ) పార్టి 5 స్థానాలనుమాత్రం గెల్చుకుంది. అందులో రవ స్థానం 6 వ లెక్కింపులో లభించింది.

ఇప్పుడు శాసనమండలికి, శాసనసభ నియోజకవర్గమండి ఆరికే ఎన్నికల్లో స్థానాలలో కాంగ్రెస్ (ఐ) పార్టీ ఆధిపత్యం వుండి వున్నది.

శాసనమండలి ఎన్నికల్లో ది బ్బ ప్రధానపాత్ర వహిస్తుందని, ఆ వ్యూ హ రచనలు త్యాపించాయి. కాంగ్రెస్ (ఐ) పార్టి 8 స్థానాలకు పోటీ చేస్తుందనే భావంతో. పార్టీ టికెట్లకోసం సుమారు 300 మంది పి. సి. సి (ఐ) కి దరఖాస్తులు పెట్టుకున్నారు. దరఖాస్తుదారులు అగ్రవర్ణాలవారైతే రు 500. షెడ్యూల్ కులాలు, తెగలవారైతే రు 250 ఫీజుగా చెల్లించాలి ఈడుమము తావనుచేయరు.

ఈ దరఖాస్తులు ఎవ్వరు అధిష్ఠాన వర్గం పరిశీలిస్తుందో ఎవరికీ తెలియదు. నామినేషన్లు దాఖలుచేసే గడువు ఈ నెల 16వ తేదీతో ముగుస్తుంది. 27 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో తిరిగి సీట్లు రావని భీతిచెందుతున్న కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యులు పార్టి అభ్యర్థులకు వ్యతిరేకంగా వోటు చేయగలరని పరిదంతులు వ్యాపించాయి.

శ్రీయుతులు అల్లూరి బాపిరాజు, చేగోలు హనుమయ్య, వై. మహాలింగరెడ్డి, వద్దే నాగేశ్వరరావు, గుణుపాటి రామచంద్రారెడ్డి, శ్రీమతి జె. ఎం. రాజమణి దేవి, ఆర్. ముత్యం రెడ్డి, తాడెపల్లి మునలయ్య (ఇం. కాం.) కె. ఎల్ మహేంద్ర (కమ్యూ) రొండా నారపరెడ్డి (కాంగ్రెస్. ఎస్) పదవీకాలం ఈ నెల 27 వ తేదీతో ముగుస్తుంది.

కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులలో పాత వారికి స్థానం లభించక పోవచ్చని అంటున్నారు. శ్రీ అల్లూరి బాపిరాజు, శ్రీ చేగోలు హనుమయ్య, రెండు దఫాలు శాసన సభ్యులుగాను, ఒక దఫా శాసన మండలి సభ్యులుగాను వున్నారు. శ్రీ వద్దే నాగేశ్వర రావు శ్రీ గుణుపాటి రామచంద్రారెడ్డి శ్రీమతి రాజమణి దేవి గార్లు రెండు దఫాలు శాసన మండలి సభ్యులుగా వున్నారు.

శ్రీ ఆర్ ముత్యం రెడ్డి రెండున్నర సంవత్సరాలు మాత్రమే శాసనమండలి సభ్యుడుగా వున్నారు, ఆయన శ్రీ టి. అంజయ్య కోసం రాజీనామా పేట శాసనసభ స్థానాన్ని విడిచిపెట్టి శాసన మండలికి ఎన్నికయ్యారు. ఆయన ప్రస్తుతం మెదక్ జిల్లా పరిషత్ అధ్యక్షులుగా వుండున్నారు. అందువల్ల, జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఎవరు అనే విషయం నెల రోజుల్లో అమలులోకి రానున్నందున శ్రీ ముత్యం రెడ్డికి తిరిగి శాసన మండలి అభ్యర్థిత్వం లభించక పోవచ్చని, అంటున్నారు.

శ్రీ తాడెపల్లి మునలయ్య 5 ఏళ్ళ నుండిమాత్రం శాసనమండలి సభ్యుడుగా వున్నారు. ఆయనకు శాసనమండలి సభ్యత్వం ఒక దఫా మాత్రం, అదివా 6 ఏళ్ళలేకుండా పూరి అవుతోంది. ఆయన శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా వుండిగా పి. సి. సి. (రెడ్డి కాంగ్రెస్) అధ్యక్షుడుగా వున్నారు. ఆలస్యంగా ఇందిరా కాంగ్రెస్ లో చేరారు. ఆయనకు తిరిగి అభ్యర్థిత్వం లభించడం లేదికాని పదవికాదని రాజకీయవర్గాలు పేర్కొన్నాయి.

గత నవంబర్ లో శ్రీ టి. అంజయ్య ముఖ్యమంత్రిగావుండగా, స్థానిక సంస్థల నియోజకవర్గాలనుండి శాసనమండలికి ఎన్నికలు జరిగాయి. వెనకటిదిన తరగతులకు సరియైన ప్రాతినిధ్యం యివ్వలేదని అప్పుడు మంత్రి శ్రీ ఎం. మాణిక్ రావువదలి రాజీనామా చేశారు. అప్పుడు మంత్రులుగా వున్న శ్రీ జగన్నాథరావు (ప్రస్తుత ఉపముఖ్యమంత్రి) శ్రీ కే కేశవరావు (ప్రస్తు) విద్యాశాఖ మంత్రి) కూడా రాజీనామా చేస్తామని బెదిరించారు.

శాసనసభ నియోజక వర్గం నుండి శాసనమండలికి ఎన్నికైనప్పుడు వెనకబడిన వర్గాలకు అధిక ప్రాధాన్యం యిస్తామని అప్పుడు శ్రీ అంజయ్య ఇచ్చిన హామీలో శ్రీ మాదన్ రావు రాజీనామాను. శ్రీజగన్నాథరావు, శ్రీ కేశవరావు బెదిరింపులను ఉపసంహరించు కున్నారు.

ఇప్పుడు అధికారం ముఖ్యమంత్రి శ్రీ వెంకట్రామన్ పై వదిలి పీడన్నిటినీ ఆయన ఎలా సర్దబాటు చేసుకువస్తారో చూడవలసి వుంది.

గవర్నరు చే నామినేట్ చేయబడిన వున్న నలుగు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయడంలో అధిష్ఠాన వర్గం ముఖ్యమంత్రికి స్వేచ్ఛ యివ్వగలదని అంటున్నారు.

టికెట్లకోసం పి.సి.సి (ఐ)కి దరఖాస్తులు చేసిన అభ్యర్థులు చాలమంది అప్పుడే న్యూఢిల్లీ చేరుకున్నారు.

బహుగుణ ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, జూలై 8

మర్వార్ నియోజక వర్గం నుండి లోక్‌సభకు తిరిగి ఎన్నికైన డెమోక్రాటిక్ సోషలిస్టు పార్టి ఛైర్మన్ శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడు లోక్‌సభ సభ్యుడుగా హర్షధ్వానాల మధ్య ప్రమాణస్వీకారం చేశారు.

ఇటీవల జరిగిన ఉప ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నికైన మరి అరుగురు సభ్యులకూడ ప్రమా

పార్లమెంటు వర్షాకాలం సమావేశంచర్చనీయాంశాలు

న్యూఢిల్లీ, జూలై 8: పార్టీ ఫిరాయింపులను నిషేధించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని మూడు, హరిజనులు, తదితర బలహీన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాల పట్ల ఆందోళన ప్రకటిస్తూ పత్రికలు ప్రతిపాదించిన పలు తీర్మానాలను లోక్‌సభ వర్షాకాల సమావేశాలలో పరిశీలనకు స్వీకరించాయి.

పార్టీ ఫిరాయింపులు నిషేధ చట్టాన్ని చేయాలని సూచించే తీర్మానాలు త్రిమధుదండావతే, త్రిమతి క్రమీలా దండావతే పేరిట ఉన్నాయి. బలహీన వర్గాలపై జరుగుతున్న అత్యాచారాలకు ముఖ్యమంత్రులను బాధ్యులను చేయాలని శ్రీ చిత్తబసు తన తీర్మానంలో కోరారు.

అయితే ఈ 225 తీర్మానాలలో అనేకం సభ ముందుకు అసలు వచ్చే అవకాశమే లేదు. సభా కార్యక్రమం ఇప్పటికే ఎంతో ఎక్కువగా ఉన్నది.

శ్రీ ఐను ఒక్కరే 50 తీర్మానాల చొప్పున సమర్పించారు. వీటిలో కొన్ని పంచదార, సిమెంటు, కాగితం, జనాభా పరిశ్రమలను జాతీయం చేయాలని రాసారు. అర్థపై గిరిజన పరిమితిని విధించాలని, ఎస్టేట్‌లకు శాశ్వతయంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు.

విద్యా విధానంలో గట్టి మార్పులు జేయాలని, ఓటింగు వయస్సును 21 సంవత్సరాల నుండి 18కి తగ్గించాలని కోరుతున్న తీర్మానాలు కూడా అనుమతించ బడ్డాయి.

ఉపఖండంలో అయుధాల పోటీకి సంబంధించిన తీర్మానం కూడా ఈ తీర్మానంలో ఉన్నది.

శ్రీ చిత్తబసు సమర్పించిన తీర్మానాలలో ఒకటి బారాపూర్ లోని సిద్ధార్థ కర్మాగారానికి అప్పు చేయబడిన యూరో విడుదల సప్లయ్‌పై 1963 లో భారత్-అమెరికా చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవడాన్ని సూచిస్తున్నది.

8వ తరగతిలో సీట్లకొరత

మిర్యాలగూడ జూలై 8

మిర్యాలగూడ హైస్కూళ్ళలో 8వ తరగతిలో ప్రవేశానికి సీట్లకొరత ఏర్పడిందనడంవల్ల విద్యార్థుల తల్లితండ్రులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని బి. జె. పి కి చెందిన శ్రీ పి. కమలాకర రెడ్డి, శ్రీ దాసర్ల విజయకుమార్ తెల్పారు.

ఈసారి 7వ తరగతి పరీక్షలో మిర్యాలగూడ పట్టణంలో 500 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, వీరిలో 150 మందికి సీట్లకొరత ఏర్పడిందని వారు చెప్పారు.

మిర్యాలగూడ పట్టణంలో విద్యార్థుల సంఖ్య నానాటికి ఎక్కువ అవుతున్నా. జిల్లా విద్యాశాఖాధికారులు ఇక్కడ అదనంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేయక పోవడం పట్ల వారు విచారం తెల్పారు. ఇక్కడి మరో రెండు హైస్కూళ్ళను ప్రారంభించాలని వారు కోరారు.



కేతవరం-కర్నూలు బ్లాకులో ఇటీవల గృహనిర్మాణ శాఖమంత్రి శ్రీ బి. శేషశయనరెడ్డి దళిత వర్గాల గృహనిర్మాణ పథకానికి శంకుస్థాపన జరిపారు. ఫొటోలో మంత్రితోపాటు కర్నూలు జిల్లాకలెక్టరు, జిల్లాఅభివృద్ధిశాఖాధికారి, సమితిఅధ్యక్షుడు, కేతవరం సర్పంచ్, ఇతరులు ఉన్నారు.

బీరూట్‌లో కాల్పుల విరమణ భగ్నం

బీరూట్, జూలై 8

బీరూట్ నగరంలో కొద్దిగా అదుపు జరిపిన కాల్పుల విరమణ ఒప్పందం ఒక్కరోజు గడవీ గడవక ముందే భగ్నమయింది.

ఇజ్రాయెల్ సేనల దిగ్బంధంలో ఉన్న పశ్చిమ బీరూట్ నుంచి పాలస్తీనా జాతీయులను సురక్షితంగా ఖాళీ చేయించడానికి తమ సైనికులను పంపేందుకు అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ సూత్రప్రాయంగా అంగీకరించారు. ఇజ్రాయెల్, లెబనాన్ ప్రభుత్వం, పాలస్తీనా విమోచన సంస్థ (పి. యల్. వో) మధ్యకుదిరిన ఒప్పందం బట్టి అంతర్జాతీయ శాంతి రక్షక దళంలో భాగంగా అమెరికన్ సైనికులను పంపడమనేది ఆధారపడి వుంటుందని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వివరించారు.

పాలస్తీనా గెరిల్లాలు లెబనాన్ వదిలి వెళ్ళడానికి తొడ్డాబుగా తమ సైన్యాన్ని పంపుతామని అమెరికా చేసిన ప్రతిపాదనకు పి. యల్. వో. అంగీకరించిందని కైరోలో ఈజిప్టు విదేశాంగమంత్రి శ్రీ కమాల్ హుస్సేన్ అలీ చెప్పారు. ఈ సంగతి తమకు ఎలా తెలిసిందీ ఆయన చెప్పలేదుగాని, పి. యల్. వో తో తమకు విస్తృత సంబంధాలు వున్నట్టు ఆయన పేర్కొన్నారు.

పారిస్‌లో ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ క్లాడ్ చెస్సన్ పార్లమెంటులో మాట్లాడుతూ, పి. యల్. వో తమ కార్యకలాపాలను సాయుధ పోరాటం నుంచి రాజకీయ కార్యావరణకు మళ్ళించడానికి అంగీకరించినట్టు చెప్పారు.

వచ్చిన బీరూట్‌లో పి యల్. వో నాయకుడు శ్రీ యాసిర్ అరాఫత్‌ను కలుసుకుని మాట్లాడిన తమ మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఫ్రాన్సిస్ గుట్‌మన్‌తో సంప్రదించిన అనంతరమే శ్రీ చెస్సన్ ఈ ప్రకటన తెలియజేయడం గమనార్హం.

వచ్చిన బీరూట్‌లోకి వెళ్ళేందుకు వున్న మూడు మార్గాలను ఇజ్రాయెలీ దళాలు మంగళవారం నాడు మూసివేశాయి. వచ్చిన బీరూట్‌లోకి ఆహార పదార్థాలను తీసుకు వెళ్ళే ఎలాంటి వాహనాలను అనుమతించబోమని ఇజ్రాయెలీ అధికారి ఒకరు చెప్పారు. వచ్చిన బీరూట్‌లోని దుకాణ దారులు తమవద్ద ఆహార పదార్థాలు తరిగిపోతున్నట్టు చెప్తున్నారు.

విశ్వ విద్యాలయాల అధ్యాపకేతర సిబ్బంది 'కోర్కెల వారం'

వరంగల్, జూలై 8

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల అధ్యాపకేతర సిబ్బంది, ఈ నెల 15 నుండి నమ్మె చేస్తారు. 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు కోర్కెల వారం జరుపుతారు.

ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల అధ్యాపకేతర సిబ్బంది సంఘం ప్రధాన కార్యదర్శి, కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్. జి. వో. ల సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ టి. విజయకుమార్ పై విషయాలను తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ అధ్యాపకేతర సిబ్బంది సంఘం కార్యవర్గం గత మాసం వరంగల్‌లో సమావేశమై కోర్కెల సాధనకు సమ్మె చేయాలని సిబ్బందికి పిలుపు నిచ్చింది.

ఈ సమ్మె పిలుపును పట్టించుకోవడంలేదు ఉస్మానియా విశ్వ విద్యాలయానికి చెందిన శ్రీ పి. అనంతకుమార్ చేసినట్లు చెప్పబడుతున్న ప్రకటనపట్ల శ్రీ విజయకుమార్ ఆందోళనను వెల్లడించారు. అలాంటి అవసరమైన ప్రకటనలు చేయకూడదని ఆయన హెచ్చరించారు.

బ్లాక్ మార్కెట్‌లో పాఠ్యపుస్తకాలు

సిద్దిపేట జూలై 9:

సిద్దిపేటలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను బ్లాక్ మార్కెట్టులో అధిక ధరలకు అమ్ముతున్నారని తెలుగుదేశం పార్టీ సిద్దిపేట తాలూకా నాయకుడు శ్రీ ఏ. వి. రాజేశ్వరరావు ఆరోపించారు.

పసికాలంలో పాఠ్యపుస్తకాలు సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైనందుకు అయిన విచారాన్ని వెలిబుచ్చారు.

ప్రభుత్వంచే గుర్తింపబడిన ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో విద్యార్థుల నుండి విరాళాలు వసూలు చేస్తున్నారని. విరాళాలు వసూలు చేసే ప్రైవేటు పాఠశాలలను యజమానులపై తగిన చర్య తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (వి)

'గీతానాదం' గ్రంథావిష్కరణ

సిద్దిపేట, జూలై 8:

శ్రీ కొండపాక రంగాచార్యులు రచించిన "గీతానాదం" అనే భగవద్గీతా వ్యాఖ్యాన గ్రంథాన్ని హైదరాబాదులోని శ్రీ వెంకటేశ్వర సంస్కృత కళాశాల ఉపన్యాసకులు శ్రీమాన్ మరిగంటి శ్రీ రంగాచార్యులు ఇటీవల ఇక్కడ ఆవిష్కరించారు.

మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. రమానాథ రావు అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథిగా సిద్దిపేట ఆర్. డి. ఓ. శ్రీ కిషన్‌రావు పాల్గొన్నారు. శ్రీ వేదాంతాచార్యులు గ్రంథకర్తను పరిచయం చేశారు.

ఈ గ్రంథాన్ని ప్రచురించిన సాహితీ వికాస మండలి తరపున గ్రంథకర్తను, గ్రంథావిష్కర్తను శాలువలతో సత్కరించారు.

వికాస మండలి ఉపాధ్యక్షుడు శ్రీ ఏ. వి. బ్రహ్మయ్య ప్రసంగించారు. వికాస మండలి అధ్యక్షుడు శ్రీ వేముగంటి నరసింహాచార్యులు స్వాగత వచనాలు పలికారు. శ్రీ కె. అంజయ్య వందన సమర్పణ కావించారు. (వి)

నేరేడుచర్ల బియ్యపు మిల్లు కార్మికుల కార్యవర్గం

మిర్యాలగూడ, జూలై 8:

మిర్యాలగూడ సమీపంలోని నేరేడుచర్ల బియ్యపు మిల్లు కార్మికుల సంఘానికి శ్రీ బి. సాంబయ్య అధ్యక్షుడుగా, శ్రీ సోమిరెడ్డి ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

ఇతర కార్య నిర్వాహకులు— కార్యదర్శి: శ్రీ మల్సూరు, సంయుక్త కార్యదర్శి: శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు కోశాధికారి: శ్రీ సైదులు మరో 6గురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

సముద్రమార్గం ద్వారా పి.ఎల్.ఒ. నిష్క్రమణ

కైరో, జూలై 8:

పి. ఎల్. ఓ. సముద్ర మార్గం కుండా బీరూట్‌ను వదలిపెట్టి వెళ్ళిపోవడానికి అంగీకరించినట్టు గురువారం విదేశాంగ మంత్రి శ్రీ కమాల్ హుసేన్ అలీ ప్రకటించారు

అమెరికా దూత శ్రీ फిలిప్ హాబిబ్. పి ఎల్ ఓ నాయకుల మధ్య నేడు ఒప్పందం కుదిరిందని శ్రీ అలీ చెప్పారు. లిబియా తరాన సంస్థ "మెనా" ఈ విషయాన్ని తెల్పింది.

పాలస్తీనీయులను ఖాళీ చేయించడానికి ఫ్రెంచి, అమెరికన్ నౌకలు, లెబనాన్ సైన్యం సాయపడతాయి.

రాష్ట్ర బి.జె.పి అధ్యక్షునిపై పరువు నష్టం దావా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విశాఖపట్నం, జూలై 8: రాష్ట్ర బి. జె. పి. అధ్యక్షులు ఎం. ఎల్. పి. శ్రీ పి. వి. చలపతిరావుపై విశాఖపట్నం సూపర్ బజార్ రు 1 లక్షకు పరువునష్టం దావా వేసింది. సూపర్‌బజార్ మేనేజిమెంటుపై ఒక పత్రిక ప్రకారం బ్లాక్ మెయిల్ చేస్తున్నారనే షాపు ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ వై. లక్ష్మణ్ బాబులపై కూడా అదేమాదిరి దావా వేసి ప్రయత్నం జరుగుతున్నదని సూపర్‌బజార్ అధ్యక్షులు శ్రీ బి. రామచంద్రరావు విలేఖర్లకు తెలిపారు.

1982 జనవరి 30 న జరిగిన ఎన్నికల్లో సూపర్‌బజార్‌ను కైవసం చేసుకోవాలని ప్రయత్నించి విఫలురైనవారు వ్యక్తులు, అక్రమ చర్యలకు నివారించేందుకు మేనేజిమెంటు తీసుకున్న చర్యల వల్ల ఇబ్బంది పడ్డ కొందరు ఉద్యోగులు మేనేజిమెంటుపై కక్ష పెంచుకొని తప్పు ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు.

ఈ ఏడు సూపర్‌బజార్ బాగా పని చేస్తున్నందున రాజకీయ, వ్యాపార కారణాలవల్ల కొందరికి కన్నెర్రగా ఉందని, అట్టివారు పత్రికలద్వారా తప్పు ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని, బ్లాక్ మెయిలు చేస్తున్నారని ఆయన అన్నారు.

ప్రస్తుత డైరెక్టర్ల మండలి, ప్రస్తుత మేనేజింగ్ డైరెక్టరు శ్రీ జె.రామభద్రరాజు సూపర్ బజారు నిర్వహణ చేపట్టిన నాటినుండి నేటివరకు సూపర్‌బజార్ చరిత్రలో సువర్ణ అధ్యాయంగా భావించవచ్చునని ఆయన అన్నారు.

జాతీయ వినియోగదార్ల సహకార సమాఖ్య సీనియర్ అధికారులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వముల అధికారులు ఈ సంస్థను సందర్శించి, పనితీరును నిశితంగా పరిశీలించి, దక్షిణాది మొత్తం మీద అత్యంత సంతృప్తికరంగా పనిచేస్తున్న సూపర్ బజార్లలో ఇది ఒకటనే నిర్ణయానికి వచ్చారని, దీనిని గమనించి భారత ప్రభుత్వము 1982 మార్చిలో పునరావాస పథకం క్రింద రు 13 లక్షలు మంజూరు చేశామని ఆయన అన్నారు.

సంస్థ అభివృద్ధి పథకాల విషయం ప్రస్తావిస్తూ శ్రీ రామచంద్రరావు, కోటి రూపాయల ఖర్చుతో సూపర్ బజార్ ప్రాంగణంలో 10 అంతస్థుల భవనం నెలకొల్పడానికి, ప్రత్యేకంగా ఉద్యోగుల కోసం 10 పడకలుగల ఆసుపత్రి నిర్మించడానికి కృషి జరుగుతున్నదని అన్నారు. శ్రీ రాజుభద్రరాజు సేవలను శ్రీ రామచంద్రరావు ప్రశంసించారు.

రావు ప్రశంసించారు.

జోగన్నపేటలో ఆంజనేయ ఆలయ జీర్ణోద్ధరణ

వర్ధన్నపేట, జూలై 8

రామన్నపేటతాలూకా బోగారంపేట గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ జీర్ణోద్ధరణకుగా రాత్రి దేవాలాల ఒక లక్ష రూపాయలు మంజూరు చేసింది.

ఈ కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు శ్రీ తుమ్మల వల్లి దామోదర రెడ్డి ఇటీవల శంఖుస్థాపన చేశారు. గ్రామస్థులు కూడా 4,400 రూపాయలు ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చారు.

శంఖుస్థాపన ఉత్సవానికి రామన్నపేట శాసన సభ్యులు శ్రీ కెమ్మెపాపయ్య, పంచాయితి సమితి అధ్యక్షులు శ్రీ జగన్నాథరెడ్డి హాజరయ్యారు.

ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ మాంక్రిండేయులు స్వాగతం పలికారు.

'బోగస్ సంఘర్షణలను ప్రతిఘటించండి'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 8:

బోగస్ సంఘర్షణలను అన్నివిధాల ఎదుర్కోవాలని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం తీర్మానించింది. ప్రజాస్వామ్యవాదులు, సంస్థలు ఈ విషయంలో మద్దతు ఇవ్వాలని ఈ తీర్మానంలో జరిగింది.

ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం నిన్న ఇక్కడ సమావేశమైంది. సమావేశ తీర్మానాలను సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. షెరీఫ్ సోమవారం పత్రికలకు విడుదల చేశారు.

ప్రజల హక్కుల పరిరక్షణకు కృషి చేసిన శ్రీ చెరబండిరాజు అకాలమృతికి ఈ సమావేశం సంతాపం తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించింది.

★ వృథా చేయరాని ఆహార సంపద

మాస్కో, జూలై 8: అకలికి తినే రొట్టెలను పారవేయటాన్ని మాస్కోలోని హోటళ్ళు ఒక ఉద్యమాన్ని మొదలు పెట్టాయి.

ఇకనుండి ఆ హోటళ్ళు, తమ బండారాలలో, భుజించకుండా మిగిల్చిన అన్నం, అరువుల పేస్ట్రీలు, రొట్టె శకలాలూ, పెద్దగుట్టలుగా పడివుండటం, యీ మధ్య మామూలుగా కనపడుతున్న దృశ్యంగ తయారైంది.

ఇలా వృథా చేయరాదనే వ్రాతలు ముద్రించిన విజ్ఞప్తులు ఇటీవలి నాలా పూటకూళ్ళ ఇళ్లలో (లేక హోటళ్ళు) ప్రత్యక్షం అయినాయి. అయితే వాటిలో వ్రాత ముద్రవున్న విజ్ఞప్తులలో ఒకే విధంగా వుండదు.

మధ్య మాస్కోలోని విదేశీయుల రిజిస్ట్రేషన్ ఆఫీసులోని ఒక తినుబండారాల శాలలోని భోజన కవుంటర్‌లో ప్రదర్శించబడిన విజ్ఞప్తియిలా ఉంది:

"వృథా చేయకూడని పండ రొట్టె" "రొట్టె ఆహారం తగు "రొట్టె ఆహారం తగు మోతాదులో తగు పరిమాణంలో మాత్రంభుజించవలసిన ఆహారం."

★ టెలిఫోన్‌చేస్తే ప్రమాదం

పాకిస్తాన్‌లో ప్రభుత్వోద్యోగులకు యిప్పుడో కొత్త బెడదవచ్చింది. ఇస్లామాబాద్‌లోని విదేశీ దవుత్య కార్యాలయాలకు వారు టెలిఫోన్‌లు చేయకూడదు.

ప్రభుత్వోద్యోగులు ఇటీవల కాలంలో టెలిఫోన్‌ల ద్వారా దవుత్య ప్రతినిధులతో సంబంధాలు పెంచుకుంటున్నారట. దీనితో ప్రభుత్వానికి మండి పోయి ఎలాటెలిఫోన్‌లు చేయటం కూడదు అని హోం అండ్ విధించింది. ఈ ఆదేశాన్ని ఉల్లంఘించి ఎవరయినా పోనుచేస్తే చాలా గట్టి చర్య తీసుకోవలసి వస్తుందని కూడా ప్రభుత్వం హెచ్చరించింది. సీనియర్ ప్రభుత్వోద్యోగులు తమ మిత్రులకు, బంధువులకు విసాలకోసం వివిధదవుత్య కార్యాలయాలకు అదే పనిగా పోనులు చేస్తున్నారట.

★ కొత్త విద్యుత్ యంత్రం

పి. మనుమేకర్ అనే శ్రీలంక వాస్తవ్యుడు పతువుల పొయంతో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి కొత్త యంత్రాన్ని కనిపెట్టాడు. పనికిరాని మృతువులనుంచి ప్రయోగం చేసి ఈ యంత్రాన్ని అతడుతయారు చేశాడు. పెద్ద పెద్ద చక్రాలకు అమర్చబడిన 15 అడుగుల పొడవయిన కాడిని ఎద్దుకు లేదా దున్నపోతుకు తగిలిస్తారు. ఎద్దు లేదా దున్నపోతు గుమగలో తిరిగినట్లు తిరిగినప్పుడు పెద్ద చక్రాలు తిరిగి వాటికి అమర్చబడిన జెనరేటర్ నుంచి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. అలా ఉత్పత్తి అయిన విద్యుచ్ఛక్తిని బ్యాటరీలలో నిల్వ చేస్తారు.

పరంగల్‌లో వనమహోత్సవం

వరంగల్లు, జూలై 8:

వనమహోత్సవ సప్తాహాన్ని జిల్లా కలెక్టర్ శ్రీ వి. ఏ. జౌహరి ప్రారంభించారు. అడవుల పెంపకం అవశ్యకత గురించి ప్రజలకు తెలియజెప్పడం ఎంతైనా అవసరమని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

పరకాల జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ యం. వరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. అదనపు కలెక్టర్ శ్రీ జి. వి. బహదూర్ స్వాగతం పలుకుతూ, వరంగల్ పట్టణంలో ఈ నెలలో మొక్కలు నాటే కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 20 లక్షల మొక్కలు నాటుతున్నామని, ఇందుకు 23 లక్షలు ఖర్చు చేశామని ఆయన చెప్పారు.

జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ రామచందం రాజు వందన సమర్పణ చేశారు. (కం)

సంఘం నిన్న ఇక్కడ సమావేశమైంది. సమావేశ తీర్మానాలను సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. షెరీఫ్ సోమవారం పత్రికలకు విడుదల చేశారు.

ప్రజల హక్కుల పరిరక్షణకు కృషి చేసిన శ్రీ చెరబండిరాజు అకాలమృతికి ఈ సమావేశం సంతాపం తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించింది.

చేనేత అభివృద్ధి సంస్థ

న్యూఢిల్లీ, జూలై 8:

రు. 10 కోట్ల మూలధనంతో జాతీయ చేనేత ఋణసహాయ అభివృద్ధి సంస్థను నెలకొల్పడానికి ప్రభుత్వం ఆమోదం తెల్పినట్టు అధికార రీత్యా ప్రకటించ బడింది.

ఈ సంస్థ ప్రధాన కార్యాలయం లక్నోలో ఉంటుంది.

ఆస్ట్రేలియా, సింగపూర్ దేశాలలో సంగీత కచేరీలలో పాల్గొని తిరిగి వచ్చిన మృదంగం, ఘటం యువవిద్వాంసుడు శ్రీ వేమాలి సోమయాజుల్ని విశాఖపట్నంలో సన్మానించిన సందర్భంలో శ్రీ శ్వాతం భవనారాయణరావు శ్రీ సోమయాజుల్ని కాశ్మీర్ శాలువతో సత్కరిస్తున్న దృశ్యం.

వాతావరణ కాలుష్యంలో వ్యవసాయ రంగం పాత్ర

స్టాక్‌హోం, జూలై 8:

విషపూరితమయిన రసాయనాలను వాతావరణంలోకి ఎక్కువగా వదలడానికి బాధ్యత వ్యవసాయ రంగానిదేనని కేంద్ర గణాంక లెక్కలనంస్థ తెలుపుతున్నది. ఈ రసాయనాలను వాడకపోతే వ్యవసాయోత్పత్తుల ధరలు 20 శాతం అధికంగా వుంటాయి.

1960లోను అంతకు ముందు వుండిన పరిస్థితులను ఈ సంస్థ లెక్కలు వివరిస్తున్నాయి. దేశములో 30 లక్షల హెక్టార్ల సాగులో యక్క భూమి వున్నది. 5700 టన్నుల రసాయనాలను క్రిమి సంహారక మందులు, కలుపు మొక్కల నాశనానికి వాడే మందులు యావంలో వాడుతున్నారు.

ప్రకృతిలోకి ఏటా వదులుతున్న అన్ని రసాయనాలలో 40 శాతం వ్యవసాయరంగాలలో వాడకం అవుతున్నవే నని ప్రకృతి పరిరక్షణ మండలి వెల్లడించింది.

పరిశ్రమలంతకు 51శాతం మేరకు వున్నవి. అయితే అవి వాడకం చేసే రసాయనాలు ప్రధానంగా వ్యక్తి పంపదమే కాపాడడానికేనని తెలియజేయబడింది. గృహస్థులు 7శాతం, అటవీ పలపుత్పత్తులు కలిసి 1శాతం ఈ రసాయనాలను వాడుతున్నాయి.

భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

మిని థియేటర్, రవీంద్ర భారతి, హైదరాబాదునందు 8-7-1982 తేదీ సాయం 5 గంటలకు జరిగిన 22వ పదిహేనురోజుల డ్రా ఫలితాలు

సీరీస్	BL	BM	BN
3 మొదటి బహుమతులు రూ. 1,00,000 ఒక్కొక్కటి	502237 విజయవాడ	238147 కృష్ణా	404067 నవాబ్‌పేట్
3 రెండవ బహుమతులు రూ. 15,000 ఒక్కొక్కటి	295725 ప్రకాశం	400402 నిజామాబాద్	118092 తమిళనాడు
3 మూడవ బహుమతులు రూ. 5,000 ఒక్కొక్కటి	386744 వెస్ట్ గోదావరి	489613 హైదరాబాద్	483959 అనంతపూర్
ఆ యా సరళిలోనే క్రింది నెంబర్లతో వస్తుగా టిక్కెట్లకు:			
15 వాస్తవ బహుమతులు రూ. 1,000 ఒక్కొక్కటి	70655	15428	33827
30 నాలుగవ బహుమతులు రూ. 500 ఒక్కొక్కటి	46464 92484	14376 59730	51314 00962
150 ఆరవ బహుమతులు రూ. 100 ఒక్కొక్కటి	7305	1482	9361
300 ఏడవ బహుమతులు రూ. 50 ఒక్కొక్కటి	1990 4420	0737 7492	1372 1264
3,000 ఎనిమిదవ బహుమతులు రూ. 10 ఒక్కొక్కటి	934 508	384 666	976 737
30,000 తొమ్మిదవ బహుమతులు రూ. 5 ఒక్కొక్కటి	15 33	74 31	10 20

బహుమతులను తేదీ 15—7—82 తర్వాత మొదలు చేసుకొనవచ్చును. బదులు పొందబడినవి తేదీ 8—9—82 కి వచ్చిందుగా క్లెయిమును చేయవలెను. ఆ తర్వాత చేయబడిన క్లెయిములు పరిగణింపబడవు.

పరిశ్రమ ఫలితాల ప్రచురణకు లభించిన జాగ్రత్త వహించడం జరిగింది. ఫలితాలు ఆంధ్రప్రదేశ్ స్టేట్ గజెట్‌నందు ప్రకటించబడును. కేవలం ఇది మాత్రమే ఖచ్చితమైనదిగా భావించబడును.

ఎం. వి. ఎస్. ప్రసాదరావు, I.A.S.
కమీషనర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ & కమీషనర్ ఆఫ్ స్టేట్ లాటరీస్. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఏ. సి. గార్డ్స్, హైదరాబాదు—500004.

హైదరాబాదు, 8-7-82.

అదృష్టదేవత విజయమ్ము చిరకాలమ్ము మీతో ఆహ్వానిస్తోంది.

అంధులకు అదృష్టదేవత భాగ్యలక్ష్మిదేవి విజయమును భాగ్యవంతులుగా చేయనీయండి ద్రవ్యోల్బణాన్ని అదుపు పెట్టడంలో కేంద్రప్రభుత్వానికి సహకరిస్తుంది.

23 వ పదిహేను రోజుల డ్రా: 23-7-1982

3 First Prizes Rs 1,00,000 each Total Prize Money Rs 6,00,000 Total No. of Prizes : 33,504	II Prizes 3 Rs 15,000/- each III Prizes 3 Rs 5,000/- each IV Prizes 15 Rs 1,000/- each V Prizes 30 Rs 500/- each VI Prizes 150 Rs 100/- each VII Prizes 300 Rs 50/- each VIII Prizes 3000 Rs 10/- each IX Prizes 30000 Rs 5/- each	

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీలు

నేటి రాత్రి 9-30 గం॥లకు ఆకాశవాణి వివిధ భారతి హైదరాబాద్ మరియు విజయవాడ కేంద్రాల నుండి "భాగ్యలక్ష్మి గాన మాధురి" చిత్ర సంగీతం వినండి.

ఆంధ్ర సచిత్రవారపత్రిక తప్పక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

7.50%

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1997

రూ. 56,75,00,000 ల కొరకు

ప్రకటించబడిన మొత్తం: రు. 56.75 కోట్లు, అదనంగా వచ్చిన దానిలో 10 శాతం వుంచుకొనే హక్కుతో.

జారీ ధర: ప్రతి రు. 100-00 ల ఋణ పత్రమునకు రు. 100-00.

ఋణం తాలూకు దరఖాస్తు చేరుటకు గడువు: 14-7-1982 వ్యాపార వేళలు మరియు ప్రకటింపబడిన మొత్తం వసూలైన వెంటనే ఏవిధమైన నోటీసు లేకుండా ముగించబడును.

పై ఋణమునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చందాలు కోరుతున్నది. పూర్తి వివరాలు దగ్గరలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిజర్వు బ్యాంకుల బ్రాంచీల నుండి మరియు జిల్లా కలెక్టర్‌ల ఆఫీసులు మరియు ట్రెజరీ, సబ్-ట్రెజరీ కార్యాలయం నుండి పొందవచ్చును.

DIPR No. 1287/Ad/C2/82.

బహుగుణపై 2 ఎన్నిక దావాలు

అలహాబాదు, జూలై 8

గర్వాల్ పార్లమెంటరీ నియోజక వర్గం నుండి లోక్‌సభకు శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ఎన్నికను సవాలు చేస్తూ అలహాబాదు హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేయబడ్డాయి.

ఓడిపోయిన కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ చంద్రమోహన్ సింగ్ నేగి, ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఆర్. పి. నేటియాలి ఈ పిటిషన్లు పెట్టుకున్నారు.

శ్రీ బహుగుణ అవినీతి పద్ధతులను అవలంబించారని శ్రీ నేగి ఆరోపించారు.

'మెహందీ రంగ్ లాయేగీ' చిత్రంపై ఆంక్ష తొలగింపు

(తిగరి కరస్పాండెంట్)

హైదరాబాద్, జూలై 8:

"మెహందీరంగ్ లాయేగీ" హిందీ చిత్రం నిర్మాత శ్రీ ప్రదీప్‌కుమార్ లక్షి రూపాయలకు బాంకు గారంటీ దాఖలు చేసినందుపై ఆ చిత్రం ప్రదర్శనకు హైకోర్టు డివిజన్ బెంచి మంగళవారం అనుమతించింది. ప్రముఖ రచయిత్రి శ్రీమతి ముప్పాళ్ళ రంగనాయకమ్మ తన నవలపై ఆధారపడి ఈ హిందీ చిత్రం నిర్మించారని ఆరోపిస్తూ పిటీషన్ దాఖలుచేయగా, చిత్రం ప్రదర్శన నిలుపుచేస్తూ డివిజన్ బెంచి కొద్దిరోజుల క్రితం ఇంజంక్షన్ జారీచేసింది.

శ్రీ ప్రదీప్‌కుమార్ తమ కౌంటరులో, తాను పిటిషనర్ హక్కులకు భంగం కలిగిస్తున్నట్లు తెలియదని, తనకు ఎలాంటి నోటీసుకూడా అందలేదని, పైగా ఇంతకు ముందే 'చిత్రం' హక్కులను వెలుపుటికి అమ్మానని చెప్పాడు.

13 వ తేదీకి కేసు విచారణ వాయిదా పడింది.

యువకవి రామిరెడ్డికి సన్మానం

బెజవాడ, జూలై 8:

స్థానిక లైబ్రేరియన్, యువకవి శ్రీ కె. రామిరెడ్డికి ఇటీవల కారదా గ్రంథాలయ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. సన్మాన సభకు శ్రీ పి. రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. శ్రీ ఎరి ఓబిరెడ్డి, శ్రీ బి. రామిరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

కవి శ్రీ రామిరెడ్డి తొలినవల 'సీయాలను' అతిదియ కవిత్వాన్ని గానం చేశారు. శ్రీ వి. పున్నూరుస్వామి ఆధ్వర్యంలో సభ ముగిసింది.

చిత్ర సమీక్ష

మోహన్‌బాబు "ప్రతిజ్ఞ"

తెలుగు వెండి తెర రంగంలో విలన్‌గా అడుగు పెట్టిన మోహన్ బాబు బహుముఖ కళాకారుడు కాగలడని చాలామంది వూహించారు. అందమూ, అభినయమూ, మంచి పర్సనాలిటీ వున్న మోహన్‌బాబు తనలో హీరో లక్షణాలు వున్నాయని భూప్రవేశంలో నిరూపించుకున్నాడు. యువకుడు తన సొంత చిత్రం "ప్రతిజ్ఞ"

ద్వారా మోహన్‌బాబు కథా నాయకుల జాబితాలో స్థిరమయిన స్థానం సంపాదించుకున్నాడు.

శ్రీ లక్ష్మీ ప్రసన్న పతాకం క్రింద రంగులలో నిర్మించిన ప్రతిజ్ఞ చిత్రం లో తెలుగు నాట మామూలు ప్రేక్షకులకు కాలిసిన హంగులన్నీ వున్నాయి. నయనానందంకలిగించేవెల్లె ప్రాంతందృశ్యాలు, గ్రామాలలోపెద్ద మనుషుల అమాయిలాల జాతర్లు, దోమ్మాలు, కర్రసాములు, చక్కటి మాటలు, పుష్పరయిన పాటలు చిత్రం నిండా వున్నాయి.

షావుకారు నాగరాజు తనను ఎదిరించిన రైతు భూపయ్యను వూచిలో వేయించి చంపిస్తాడు. భూపయ్య భార్య పార్వతమ్మ నాగరాజుపై పగ తీర్చుకుంటానని ప్రతిజ్ఞ చేసి కొడుకు, కూతురుతో వెళ్ళిపోతుంది.

నాగరాజు మనుగా లగడాలు పెరుగుతుంటాడు. వాటిని వ్యతిరేకించిన నెల్లూరయ్య కూడా వూరి పెద్దలు. నాగరాజు పెద్ద ప్రజలను కొల్లగొడుతూ వారి పొలాలలో పంటలను స్వాధీనపరుచుకుంటాడు. నాగరాజు ఆస్తులోవున్న తన పొలాన్ని, బట్టలు భరత్ వదలరు కుంటాడు. నాగరాజు కూతురు డాక్టర్ లోలా, భరత్ ప్రేమించుకుంటారు. ఇది నాగరాజుకి నచ్చదు. నాగరాజు కొడుకు చెన్నకేశవి భరత్ చెల్లెలు తులసిని బలవంతంగా అనుభవిస్తాడు. భరత్‌ను ఎలా గయినా చంపి వెళ్ళడానికి నాగరాజుచేతి సారిగా వో కుట్ర పన్నుతాడు..

భరత్‌గా మోహన్‌బాబు హ్యాండ్సమ్‌గా వుండడమే కాకుండా రోజాగా నటించిన కవితతో కలిసి లతడు వేసిన స్టెప్స్, పాడిన పాటలు యువతరానికి వుంచిపోతాయి. కర్రసాములు, ఫుట్టి యుద్ధాలూ మాస్‌ను బాగా ఆకట్టుకొంటాయి. నాగరాజుగా సత్యనారాయణ నటన సూపర్బ్. ఇతర పాత్రలలో ముచ్చెర్ల అరుణ, గిరిబాబు, సాక్షిరంగారావు, త్యాగరాజు, కాంతారావు, మాదా, క్రిష్ణవేణి రాణీ వారు. నాగరాజు బృందం కోసం సత్యానంద్ వ్రాసిన మాటలు మంచి హాస్యాన్ని పండించాయి. పాటలు ఆత్రేయ వ్రాశారు.

పుష్పల గోపీకృష్ణ కెమెరా ప్రకృతి దృశ్యాల సొయగాన్ని కనుల విందుగా చూపించింది.

బోయిన సుబ్బారావు డైరెక్షన్ చేసిన ఈ చిత్రానికి సత్యం సంగీతం సమకూర్చారు. ఆంధ్రలో శాయికృష్ణా వారు విడుదల చేశారు.

-వి. జీఆర్



న్యూఢిల్లీలో జరిగిన అఖిల భారత గ్రామీణ క్రీడోత్సవాలలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ జట్టు రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ వి. హనుమంతరావు నాయకత్వాన శ్రీ రాజీవ్ గాంధిని కలుసుకున్నప్పటి చిన్నం.

శ్రీశైలం కుడికాల్వ నిర్మాణంలో కుంభకోణాలు: ఓంకార్ ఆరోపణ

(ఆంధ్రప్రభకు ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 8:

శ్రీశైలం కుడికాలువకోసం మిట్టకండూరు టిప్‌కెట్ అందనాలు తయారుచేసి ప్రజాధనం కొల్లగొట్టడానికి పెద్ద ఎత్తున కుట్ర జరుగుతున్నదని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాసన సభ్యుడు ఉపనాయకుడు శ్రీ ఎం. ఓంకార్ ఆరోపించారు.

కాలువ నిర్మాణం పనులను, కొండర్లను అక్రమాలకు పేరుమోసిన కృష్ణవేణి కిష్టప్పకు, సి. ఆర్. రెడ్డి అండ్ కంపెనికి నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన విమర్శించారు. నిర్మాణ అంచనా వ్యయాన్ని 70 నుంచి 100 శాతం పెంచి, ప్రజాధనాన్ని కంట్రాక్టరుల చేతుల్లోపోయేటానికి దూస్తున్నారని ఆయన చెప్పారు.

పని ప్రారంభమయాక కూడా కాంట్రాక్టు రేట్లు పెంచడానికి ఒప్పందంలో ఒక అంశం పొందుపర్చారని ఆయన ఆరోపించారు. కాంట్రాక్టర్లకుమంత్రులు, మాజీ మంత్రులు, శాసన సభ్యులకు సంబంధాలున్నాయి. అందుకే వారికి లాభార్జన అవకాశాలు కల్పిస్తున్నారని ఆయన అన్నారు.

ఈ కాంట్రాక్టర్లకు రు. 20 లక్షలు అడ్వాన్సుగా ఇచ్చి అక్రమ పద్ధతులకు పాలుపడుతున్నారని, నిబంధనలు అతిక్రమించి 'రాజకీయకాంట్రాక్టు'లుగా వీటిని మార్చేశారని ఆయన నిందించారు.

కొండర్లు రద్దు చేసి, కొత్తఅందనాలు తయారుచేసి, నిజాయితీ పరులైన అధికారులను నియమించకపోతే నిర్మాణం వేలకు మున్ముందుకెళ్లగలదని ఆయన హెచ్చరించారు. శ్రీశైలం కుడికాలువ 14 వ కి. మీ. నుంచి 165 కి. మీ వరకు నలుగు వరుసల చెక్కడంలో కుంభకోణం వుందని ఆయన అన్నారు.

తమాషా నిజాలు

1666లో లండన్‌లో సంభవించిన అగ్నిప్రమాదానికి గ్రేట్ ఫైర్ ఆఫ్ లండన్ (లండన్‌లో హెచ్ అగ్ని ప్రమాదం) అని పేరు. అయితే అందులో మరణించినవారి సంఖ్య 8 మాత్రమే.

★ ★ ★

బహిరంగంగా ఉరితీతలు అనేవి వరుసగా పద్దతి అమలులో కివచ్చి రోజుల్లో నేరస్తులు త్వరగా చచ్చిపోవడానికిగాను ఉరి బిగించాక తలారి కాళ్ళుపట్టుకు లాగేవారు.

మునిసిపల్ హెల్త్ వర్కర్లచే ధర్నా

కర్నూలు, జూలై 8

ఐ.ఎన్.టి.యు.సి కి చెందిన సుమారు 300 మంది మున్సిపల్ హెల్త్ వర్కర్లు పెద్ద ఊరేగింపుగా పెద్దపాడ్డ నుండి బస్టాండు దాకా ఆందోళన చేపట్టారు. అక్కడ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఎన్. ఎం. ఆర్. లకే ప్రాతినిధ్యం ఇవ్వాలని ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజ్‌ద్వారా వచ్చే వారిని పనిలోకి తీసుకోరాదని, ఎంతో కాలంగా ఎన్. ఎం. ఆర్ పనిచేస్తున్న వారికే ఉద్యోగాలను కేటాయించాలని మున్సిపల్ కమీషనర్ శ్రీ జి. శ్రీరాములుకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. (కం)

జైల్ సింగ్ ఎంపిక: స్వాతంత్ర్యయోధుని హర్షం

హైదరాబాదు, జూలై 8:

రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా శ్రీ గ్యానీ జైల్‌సింగ్‌ను ఎంపిక చేయడంపట్ల స్వాతంత్ర్య యోధుల సంక్షేమం విషయంపై ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంప్రదింపుల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు శ్రీ వీరభద్ర నేడు పెంబర్తి నారాయణ హర్షం ప్రకటించారు.

శ్రీ జైల్‌సింగ్ స్వాతంత్ర్య యోధుడే, స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నో కష్టాలు అనుభవించారని వారన్నారు. ఒక్కడు డా॥ రాధాకృష్ణన్ తప్ప రాష్ట్రపతి పదవిలో గతంలో ఉన్న వారంతా స్వాతంత్ర్య యోధులనే, శ్రీ జైల్‌సింగ్‌ను పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేయడం స్వాతంత్ర్య యోధులను గౌరవించడమే కాగలదని వారన్నారు. అన్ని రాష్ట్రాలు ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ.లు శ్రీ జైల్‌సింగ్‌కు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

జైల్‌సింగ్‌పై రిట్ త్రోసివేత

న్యూఢిల్లీ, జూలై 8:

రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ జైల్‌సింగ్ నామినేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలయిన రిట్ పిటిషన్ చెల్లదిం ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది.

డెమోక్రాటిక్ సోషలిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ రాజ్‌నారాయణ్, శ్రీ సుభాష్ గోస్వామి తరపు న్యాయవాది శ్రీ ఎస్. భాన్ వాదనను జస్టిస్ రాజేందర్ సచార్, జస్టిస్ ఆర్. యం. అగర్వాల్ విన్నారు.

రాష్ట్రపతి ఎన్నిక కార్యక్రమం మొదలయింది. కాబట్టి ఈ పిటిషన్ స్వీకరించ వీలులేదని న్యాయమూర్తులు చెప్పారు.

శ్రీ జైల్‌సింగ్ అవినీతికి పాల్పడినట్లు గురుదేవ్ సింగ్ కమిషన్ నివేదించినందువల్ల, యు. పి. లోని ఛాగ్ వత్ కోర్టులో శ్రీ జైల్ సింగ్‌పై ఒక క్రిమినల్ కేసు దాఖలయి వున్నందువల్ల ఆయన నామినేషన్ చెల్లదని తిరస్కరించాలని పిటిషన్ దాఖలు కోరారు.

'సాహిత్యమనీషి' అవార్డు

అనంతపూర్, జూలై 8

వయోవృద్ధుడయిన సాహితీవేత్త శ్రీ రూపం మరి శర్మకు యీ సంవత్సరపు "సాహిత్య మనీషి" అవార్డు నిమిత్తం రాజస్థాన్ సాహిత్య అకాడెమీ ప్రకటించింది.

రాజస్థాన్ సాహిత్య అకాడెమీ అధ్యక్షులు డా॥ ప్రకాశ్ ఆకుర్ ఉదయపూర్‌లో ఈ విషయాన్ని తెలిపారు. (హి. స.)

టీవీలో ఈరోజు

విజ్ఞానసంచిక, వార్తాచిత్రం, పాలు, చేలు, క్రీడారంగం, భాగ్యదర్శిని, ప్రసంగం కిడ్ పుల్ బార్ బోటీలు, రిప్పా, బెకరీ మధ్య జరిగిన పోటీ విశేషాలు. మాంచెస్టర్‌లో భారత్ ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగిన రెండవ క్రికెట్ టెస్టు మాచ్ మూడవ రోజు ఆట విశేషాలు.

రిజర్వేషన్ సూత్రం: వెఖరిపై విమర్శ

హైదరాబాదు, జూలై 8:

ముకరంజా ఇంజనీరింగు అండ్ టెక్నాలజీ కళాశాలలో ప్రవేశం విషయంలో రిజర్వేషన్ సూత్రం విధిగా పాటించాలని జాతీయ విద్యార్థి యూనియన్ నాయకులు శ్రీ కె. ఎస్. జ్రిదర్, శ్రీ కె. రాజకుమార్, శ్రీ సుధాకర్‌రెడ్డి, శ్రీ మనోజ్ ప్రసాద్, శ్రీ యాదవ్ రెడ్డి, శ్రీ వి. ఎల్. శ్రీనివాస్ కోరారు. వారి వెంట నగర కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థి నాయకులు కూడా వెళ్ళి యాజమాన్యాన్ని కలుసుకున్నారు. కళాశాల మొదట్నుంచీ రిజర్వేషన్ పట్ల నిర్లక్ష్యం కనబడుతున్నదని వారు ఆరోపించారు. ప్రభుత్వం ఇటువంటి కళాశాలపై తగిన చర్య గైకొనాలని కోరారు.

ముకరంజా కళాశాల

శ్రీ వి. ఎల్. శ్రీనివాస్ కోరారు. వారి వెంట నగర కళాశాలలకు చెందిన 50 మంది విద్యార్థి నాయకులు కూడా వెళ్ళి యాజమాన్యాన్ని కలుసుకున్నారు. కళాశాల మొదట్నుంచీ రిజర్వేషన్ పట్ల నిర్లక్ష్యం కనబడుతున్నదని వారు ఆరోపించారు. ప్రభుత్వం ఇటువంటి కళాశాలపై తగిన చర్య గైకొనాలని కోరారు.